

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 8, మే 2026 | 16 పేజీలు





## సరస్వతి అంత్య పుష్కరాల పనులకు డెడ్‌లైన్ 19

2లో

మహదేవపూర్, మే 7, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈనెల 21 నుండి జూన్ 1 వరకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే అంత్య పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి, ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు, సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే పగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ స్థలాలు, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను, అదేవిధంగా మద్దులపల్లి, పూసుకుపల్లి, బలిజాపూర్ మరియు గోదావరి వంతెన వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు..

పుష్కరాలను ప్రారంభించనున్న కంచి స్వాములవారు...

21న పుష్కర స్నానాలు ఆచరించనున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా..



## పంచాయతి కార్యదర్శులపై ఉపాధి హామీ

# పని భారం..!

అసలు విధులు దెబ్బతింటున్నాయని ఆవేదన

సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవలకు తీరిక లేక ఇబ్బందులు..

అసలు విధులు పక్కకు..

అదనపు పనులు ముందుకు...

2లో

పలిమెల, మే 7, ప్రభాతవార్త : గ్రామ స్థాయి పరిపాలనకు మూలస్తంభంగా ఉన్న పంచాయతి కార్యదర్శులు ప్రస్తుతం ఉపాధి హామీ పనుల భారంతో అసలు విధులను నిర్వర్తించలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు విధుల్లో చేరినా, పని బాధ్యత మాత్రం ఇంకా పంచాయతి కార్యదర్శులపైనే కొనసాగుతుండటం వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది.

# పే నియర్‌బై యాప్‌తో ఘరానా మోసం..

మినీ బ్యాంక్ సెంటర్ల నుండే నయా దందా..!

పదేండ్లుగా నిరక్షరాస్యుల నుండి నగదు దోపిడి

పట్టించుకోని బ్యాంకు అధికారులు

2లో

బయ్యారం, మే 7, ప్రభాతవార్త: మహబూబాబాద్ మండలం ఏజెన్సీ గ్రామాల్లో పే నియర్‌బై యాప్‌లతో వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో సొమ్మును మినీ బ్యాంకుల పేరుతో కోట్ల రూపాయలను గుట్టుచప్పుడు కాకుండా కొల్లగొడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో పే నియర్‌బై యాప్‌తో బ్యాంకు వినియోగదారుల ఆధార్ కార్డులతో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలోని సొమ్మును వారి అవసరాల నిమిత్తం డబ్బులు డ్రా చేసేందుకు మినీ బ్యాంకులకు వస్తున్న గిరిజనుల ఖాతాదారులకు అసలైన బ్యాంకు బ్యాలెన్స్ వివరాలు తెలయపరుచకుండా ఒక్కొక్కరి ఖాతాల్లో సొమ్మును వేల రూపాయలు ఖాజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.



## పంచాయతి కార్యదర్శులపై

# ఉపాధి హామీ పని భారం..!

-అసలు విధులు దెబ్బతింటున్నాయని ఆవేదన...

-సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవలకు తీరిక లేక ఇబ్బందులు..

-అసలు విధులు పక్కకు..అదనపు పనులు ముందుకు...

పలిమెల, మే 7, ప్రభాతవార్త :

గ్రామ స్థాయి పరిపాలనకు మూలస్తంభంగా ఉన్న పంచాయతి కార్యదర్శులు ప్రస్తుతం ఉపాధి హామీ పనుల భారంతో అసలు విధులను నిర్వర్తించలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు విధుల్లో చేరినా, పని బాధ్యత మాత్రం ఇంకా పంచాయతి కార్యదర్శులపైనే కొనసాగుతుండటం వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది.

### అసలు విధులు పక్కకు..అదనపు పనులు ముందుకు...

ఇంటి పన్ను వసూలు, గ్రామ పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యాల కల్పన వంటి ప్రజల దైనందిన అవసరాలను తీర్చే బాధ్యత పంచాయతి కార్యదర్శులది. కానీ ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ, డిజిటల్ డేటా ఎంట్రీ, జియోట్యాగింగ్ వంటి అదనపు పనులు వారిపై పడటంతో ప్రజా సేవలకు సమయం లేకుండా పోతోంది. దీంతో ప్రజల అవసరాలు వెనుకబడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం కూడా ప్రజలకు పూర్తిగా చేరడం లేదని సమాచారం.

### సోషల్ ఆడిట్‌లోనూ కార్యదర్శులపైనే బాధ్యత...

సోషల్ ఆడిట్ సమయంలో ఉపాధి హామీలో జరిగే లోపాలకు, చేయని తప్పులకు కూడా పంచాయతి కార్యదర్శులనే బాధ్యులను చేస్తూ పెనాల్టీలు విధిస్తున్నారని కార్యదర్శులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఉపాధి హామీ విభాగం వేరైనా, పంచాయతి కార్యదర్శులపైనే ఒత్తిడి తెస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### 2018 చట్ట సవరణతో పెరిగిన బాధ్యతలు...

గతంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు లేని సమయంలో పంచాయతి కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆనాటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఇప్పుడు క్షేత్ర సహాయకులు తిరిగి విధుల్లో చేరినప్పటికీ ఆ పని భారం మాత్రం యథాతథంగా కొనసాగుతోంది. 2018కి ముందు కార్యదర్శుల పని పరిమితంగా ఉండేది. గ్రామపంచాయతీ కార్యాలయ నిర్వహణ, పన్నుల వసూలు, జననమరణ ధ్రువపత్రాల జారీ, శుభ్రత, వీధిదీపాల పర్యవేక్షణ వంటి పనులే ప్రధానంగా ఉండేవి. కానీ 2018 తర్వాత పల్లె ప్రగతి, హరితహారం, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, ఆస్తుల సర్వే, ఆన్‌లైన్ పోర్టల్స్ డేటా ఎంట్రీ, మిషన్ భగీరథ పర్యవేక్షణ వంటి బహుళ శాఖల బాధ్యతలు పెరిగాయి. దీంతో పాటు రోజువారీ ఫోటోలు, నివేదికల సమర్పణ వంటి డిజిటల్ పనులు కూడా తోడయ్యాయి.

### వేరు వేరు స్థాయిల్లో వేరు వేరు అధికారులు..
### గ్రామ స్థాయిలో మాత్రం ఒకరే...

జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతి అధికారి, డివిజినల్ స్థాయిలో డివిజినల్ పంచాయతి అధికారి, మండల స్థాయిలో మండల పంచాయతి అధికారి ఉన్నారు. ఉపాధి హామీకి సంబంధించి పీడీ, ఏపీడీ, ఎంపీడీఓ, ఏపీవో వంటి ప్రత్యేక అధికారులు ఉన్నారు. గ్రామ స్థాయిలో మాత్రం అభివృద్ధి పనులకు పంచాయతి కార్యదర్శి, ఉపాధి హామీకి టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నా ఆచరణలో అన్ని బాధ్యతలు పంచాయతి కార్యదర్శిపైనే పడుతున్నాయి.

### పెరుగుతున్న ఒత్తిళ్లు...

అధిక పని భారం, సిబ్బంది కొరత, తక్కువ జీతభత్యాలు, సెలవుల కొరత, రాజకీయ ఒత్తిళ్లు, ఆన్‌లైన్ సాంకేతిక సమస్యలతో పంచాయతి కార్యదర్శులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకే కార్యదర్శికి బహుళ గ్రామాల బాధ్యతలు అప్పగించడం కూడా పని ఒత్తిడిని మరింత పెంచుతోంది. వ్యక్తిగత సమయం లేకపోవడం, కుటుంబానికి దూరంగా ఉండడం వంటి సమస్యలు కూడా వారిని మానసికంగా దెబ్బతీస్తున్నాయి.

### సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం...

ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వేగంగా వెళ్లేందుకు పంచాయతి కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తారు. కానీ ఉపాధి హామీ పనుల్లోనే సమయం సరిపోవడంతో సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించలేకపోతున్నారు. దీని వల్ల ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తున్నట్లు సమాచారం.

### పునరాలోచన అవసరం...

గ్రామ స్థాయిలో ఉపాధి హామీకి ప్రత్యేక సిబ్బంది ఉన్నప్పుడు పంచాయతి కార్యదర్శులపై అదనపు భారం మోపడం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యదర్శులను వారి అసలు విధులకే పరిమితం చేసి, ఉపాధి హామీ బాధ్యతలను క్షేత్ర సహాయకులకు పూర్తిగా అప్పగిస్తే ప్రజా సేవలు మెరుగుపడతాయని, సంక్షేమ పథకాలు వేగంగా ప్రజలకు చేరుతాయని పంచాయతి కార్యదర్శులు కోరుతున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తమ పరిస్థితులను అర్థం చేసుకొని సమాలోచన చేస్తుందని భావిస్తున్నామని కార్యదర్శులు తెలుపుతున్నారు.



## సరస్వతి అంత్యపుష్కరాల పనులకు డెడ్‌లైన్ 19...

భక్తులకు ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు..

పుష్కరాలను ప్రారంభించనున్న కంచి స్వాములవారు...

21న పుష్కర స్నానాలు ఆచరించనున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా..

మహదేవపూర్, మే 7, ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈనెల 21 నుండి జూన్ 1 వరకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోయే అంత్య పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి, ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు, సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే పగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ స్థలాలు, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను, అదేవిధంగా మద్దులపల్లి, పూసుకుపల్లి, బలిజాపూర్ మరియు గోదావరి వంతెన వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు.

### 18 లోపు మ్యూజియంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరగాలి...

మ్యూజియం పనులను పరిశీలించి ఈ నెల 18వ తేదీ నాటికి విగ్రహాల ప్రతిష్ఠాపన వాస్తు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ..ఈనెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తూ, సుమారు 260 ఎకరాలలో 24 ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రతి అర కిలోమీటరుకు ఒక చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సరస్వతి ఘాట్ వద్ద పెద్దఎత్తున తాత్కాలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పగోడాలు, షాపింగ్ స్టాల్స్, షే జోన్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా చిన్న పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా సుమారు 50 షాపులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పిండప్రదాన కార్యక్రమాల కోసం గోదావరి తీరం వద్ద ప్రత్యేక చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, అక్కడే పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పిండప్రదానం ప్రాంతంలో 20 పడకలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

### సరస్వతి అంత్యపుష్కరాలను ప్రారంభించనున్న కంచి స్వాములవారు...

ఈ నెల 21న ఉదయం 5:43 గంటలకు కంచి స్వామివారు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించనున్నారని, అదేరోజు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, పుణ్యస్నానం ఆచరించనున్నారని తెలిపారు. గతంలో ఆది పుష్కరాల్లో స్నానం చేయని భక్తులు అంత్య పుష్కరాలకు పెద్దఎత్తున తరలివస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర -ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్ల నిర్వహణపై దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్.విజయ లక్ష్మీ, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఈఓ ఎస్.మహేష్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహదేవపూర్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, మరియు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఖాకీల కర్కశత్వంపై జాతీయ స్థాయిలో ఫిర్యాదులు...!

కాటారం ఎస్సై, కానిస్టేబుల్‌పై

చర్యలకు బాధితుడి

సోదరుడి డిమాండ్...

నేరుగా ఎస్సీ కమిషన్, హెచ్ ఆర్ సీ, రాష్ట్ర డీజీపీకి

సాక్ష్యాధారాల సమర్పణ...!

కాటారం, మే 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడిపై జరిగిన పోలీసుల దాడి ఉదంతం ఇప్పుడు రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి చేరింది. యువకుడు రామిల్ల అంజిపై ఎస్సై శ్రీనివాస్ మరియు ఒక కానిస్టేబుల్ విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని నిరసిస్తూ బాధితుడి సోదరుడు రామిల్ల రాజబాపు గురువారం కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, మరియు రాష్ట్ర డీజీపీలకు ఆయన వ్యక్తిగతంగా కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుడి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 1వ తేదీ రాత్రి ఒక కేసు విచారణ పేరుతో రామిల్ల అంజిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఎస్సై, కానిస్టేబుల్ కలిసి అంజి బట్టలు విప్పి తీవ్రంగా కొట్టడమే కాకుండా, కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో వేధించారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా బాధితుడితో బలవంతంగా కాళ్లు మొక్కించుకున్నారని, తీవ్రంగా హింసించి ఇంటికి పంపారని రాజబాపు వివరించారు. పోలీసుల దెబ్బలకు అంజి నడవలేని స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు అతడిని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంజి శరీరంపై అనేక చోట్ల లాఠీ దెబ్బలు ఉన్నాయని, తీవ్రమైన గాయాలైనట్లు వైద్యులు ధృవీకరించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేసినప్పటికీ, బాధ్యులైన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితుని కుటుంబం హైదరాబాద్‌కు చేరుకొని పోలీసుల దాడికి సంబంధించిన ఆడియో రికార్డులు, ఇతర కీలక సాక్ష్యాధారాలను సీడ, పెన్‌డ్రైవ్ రూపంలో కమిషన్లకు అందజేసినట్లు వెల్లడించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, దళిత యువకుడిని అమానుషంగా హింసించిన ఎస్సై శ్రీనివాస్ మరియు సంబంధిత సిబ్బందిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని రామిల్ల రాజబాపు డిమాండ్ చేశారు. బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని కోరినట్లు గురువారం ప్రకటన ద్వారా వెల్లడించారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

కాటారం, మే 7, ప్రభాతవార్త

అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్‌పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య స్పష్టం చేశారు. గురువారం ఆమె మహదేవపూర్, కాటారం, రేగులగూడెం, గంగారం తదితర ప్రాంతాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి, వర్షం వల్ల జరిగిన నష్టం మరియు ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుమల మాట్లాడుతూ.. మన ప్రాంత రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అధికార యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశారని తెలిపారు. రైతులు పండించిన పంటను వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రభుత్వం రైతు పక్షపాతి అని, తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తెప్పెల దేవేందర్ రెడ్డి, పాగె సురేష్, మారపాక రాజు, సత్తి రెడ్డిలతో పాటు ఏఎంసీ, పీఏసీఎస్ పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను విజయవంతం చేయండి

**నర్సంపేట, మే 7, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్, ఎం సి పి ఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాడని, వారి శత జయంతి వార్షికోత్సవ ముగింపు సభ మే 12 రోజున నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేయడమైనదని, అట్టి సభను విజయవంతం చేయడానికి అభిమానులు తరలి రావాలని ఎం సి పి ఐ( యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేట లోని



ఎం సి పి ఐ కార్యాలయం ఓంకార్ భవన్ లో వారి శత జయంతి ముగింపు సభకు సంబంధించిన వారు పోస్టర్లను ఆవిష్కరించారు. దోపిడి రహిత సమాజం కోసం వారి జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి ముగింపు సభకు వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కన్నం వెంకన్న, నాగల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి, చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన రామస్వామి

**ఖానాపురం, మే 7, ప్రభాతవార్త**

ఇటీవల సొసైటి పాలవర్గాలను ప్రభుత్వం రద్దు చేసి ప్రత్యేక అధికారులను నియమించగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చైర్మన్లు కోర్టు ఆర్డర్ తెచ్చుకొని గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామస్వామినాయక్ మాట్లాడుతూ ఈ రోజు కోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదని సొసైటి చైర్మన్‌లను ఇప్పటికి మూడు సార్లు రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రైతులకు సంబంధించిన శాఖలపైన కాంగ్రెస్ ప్రభుత్వానికి కక్ష సాధింపు చర్యలు ఎందుకో అర్థం కావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం దమ్ము ధైర్యం ఉన్న సహకార సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని అన్నారు. సహకార సంఘం పూర్తిగా రైతులకు సంబంధించినదని అన్నారు.



ప్రభుత్వం సహకార చట్టాలను సంఘాలను ఆదీనంలోకి తీసుకోవాలనుకోవడం సబబు కాదని అన్నారు. నామినేటెడ్ చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న బాధల వల్ల ఎన్నికలకు వెళితే ఘోర పరాభవం తప్పదనే ఉద్దేశంతోనే సహకార సంఘాల చైర్మన్‌లను నామినేటెడ్ పద్దతిలో ప్రభుత్వం నిర్వహించాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, ధర్మరావుపేట సర్పంచ్ వెంకన్న, కొడ్తిమాట్ తండా సర్పంచ్ ప్రవీణ్, మంగళవారిపేట సర్పంచ్ గొంది నాగేశ్వర్‌రావు, నాజితండా సర్పంచ్ బాలకిషన్, పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు వల్లెపు శ్రీను, ముద్దంగుల సంపత్, మాజీ ఎంపిటిసి బోడ పూలు, తిరుపతిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన మాదాసి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు మాదాసి సాంబయ్యను స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. ఈ పరామర్శలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, నాయకులు జంగ రంగారెడ్డి, గుడిపెల్లి జనార్దన్‌రెడ్డి, నల్ల శ్యామ్‌సుందర్ రెడ్డి, ఒరుగంటి అశోక్, ఏడెల్లి అనిత రాజేందర్, మంద నర్సయ్య, బలబద్ర రమేష్, కొండబత్తుల రవీందర్, జంగ బాల్‌రెడ్డి,



ఏడెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన మాదాసి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని గురువారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుమారుడు సాంబయ్యను పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు హింగోలి రాజేశ్వర్‌రావు, ముత్యాల కుమారస్వామి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, రొట్టె రమేష్, రాజబాబు, రఘుపతిరెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

**దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని విద్యుత్ ఏఈ ప్రత్యూష, సుబ్బరామిశర్మ అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో గురువారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లను ఉచితంగా ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్



వినియోగదారులు తప్పకుండా మీటర్‌ను పెట్టుకోవాలన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీఎం కుసుమ్ కంపోనెంట్ సి(ఐపిఎస్) పథకం ద్వారా మోడల్ సోలర్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోలర్ ద్వారా విద్యుత్ ఆదా, సమయం ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్యామ్, సబ్ ఇంజనీర్ వినయ్, లైన్ ఇన్‌స్పెక్టర్ జోగారావు పాల్గొన్నారు.




## నేరాలకు పాల్పడితే కఠినమైన శిక్షలు తప్పవు.



**కోదాడ, మే 7, ప్రభాతవార్త:**

పట్టణంలో బస్టాండ్ ఎదురుగా బుధవారం రాత్రి జరిగిన మహిళ హత్యకు సంబంధించి ఘటన స్థలాన్ని గురువారం డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ నరసింహ పరిశీలించారు. సంఘటన జరిగిన చోట దుకాణదారులను ఆరా తీశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రిమాండ్ కు తరలించాలని అధికారులకు సూచించారు జైలు శిక్ష పడేలా దర్యాప్తు చేసి సాక్షులను, బాధితులను విచారించి నేరాభియోగ పత్రాలను కోర్టుకు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, క్షణికావేశంతో తప్పులు చేసినా,వివాదాలకు పాల్పడినా,నేరాలు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, కేసుల్లో సాంకేతికతతో వేగవంతమైన దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడేవారు ఎంతటి వారైనా పోలీస్ శాఖ ఉపేక్షించదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## హిందూ ధర్మం ప్రత్యేకతను తెలియజేయాలి



**నడిగూడెం, మే 7, ప్రభాతవార్త:**

హిందూ ధర్మం ప్రత్యేకతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని హిందూ సమ్మేళనం ప్రచారక్ మంత్రి ప్రగడ శ్రీధర్ అన్నారు. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతి ప్రపంచానికి మార్గదర్శకమైన గొప్ప సంపద అని అన్నారు. వసుదైవ కుటుంబకం అనే భావనను ప్రపంచానికి నేర్పింది హిందూ ధర్మమే అన్నారు. హిందూ ధర్మం కేవలం మతం కాదు జీవన విధానం అన్నారు. ప్రేమ ,సహనం, కరుణ, సత్యం వంటి విలువలను నేర్పుతుందన్నారు. ప్రకృతిని దేవతగా భావించి చెట్లు, నదులు, జంతువులను గౌరవించడం సంస్కృతి అన్నారు. కుటుంబ వ్యవస్థ, పెద్దలకు గౌరవం, గురువుకు స్థానం కల్పించడం వెనక హిందూ సాంప్రదాయ గొప్పతనమే అన్నారు. పలువురు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఖానాపురం ఎస్ఐని అభినందించిన సీపీ

**ఖానాపురం, మే 7, ప్రభాతవార్త**



మూగ జీవాల స్మగ్లర్ల అరెస్టులో ప్రతిభ కనబర్చినందుకు ఎస్ఐ రామ్మోహన్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ అభినందించారు. మూగజీవాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులను పట్టుకున్నందుకు గురువారం సీపీ కార్యాలయంలో ఎస్ఐకి నగదు రివార్డును అందించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ పాల్గొన్నారు.




# కాటారంలో దళిత సేవా సహకార లబ్ధిదారుల ఎంపిక

**24 యూనిట్లకు సర్టిఫికెట్ల**
**వెరిఫికేషన్ స్క్రీనింగ్ కమిటీ**
**ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు**
**202526 ఆర్థిక సంవత్సరానికి**
**గాను ఆర్థిక సాయం**

కాటారం, మే 7, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం దళిత సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరిగింది. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ పథకాల కింద ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మరియు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అర్హులైన దళితులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మొత్తం 24 యూనిట్లకు సంబంధించి లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది.




**యూనిట్ల వివరాలు....**

ట్రాన్స్‌పోర్ట్ ఈవీ టూ వీలర్స్... 12 యూనిట్లు, ఈవీ త్రీ వీలర్స్ (ఆటోలు).. 5 యూనిట్లు, మిల్చ్ అనిమల్స్ (పాడి పశువులు).. 6 యూనిట్లు, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోలర్..1 యూనిట్ కలిపి మొత్తం 24 దరఖాస్తులను పరిశీలించిన స్క్రీనింగ్ కమిటీ, నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసింది. ఎంపికైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అధికారులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, దళిత సేవా సహకార అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల రక్షణ మనందరి బాధ్యత

**కాటారం ఎఫ్.ఆర్.ఓ. జాడీ స్వాతి**

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని కాటారం అటవీ క్షేత్ర అధికారి జాడీ స్వాతి పేర్కొన్నారు. గురువారం కాటారం రేంజ్ పరిధిలోని కాటారం, బొప్పారం మరియు ప్రతాపగిరి గ్రామాలలో అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఆమె విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించారు.

**వన్యప్రాణుల వేటపై ఉక్కుపాదం....**

ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ. మాట్లాడుతూ.. అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చడం, ఉచ్చులు వేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి పనుల వల్ల మూగజీవాలతో పాటు అడవికి వెళ్లే మనుషులకు కూడా ప్రాణాపాయం పొంచి ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

**అటవీ అగ్నిప్రమాదాల నివారణ....**

ప్రస్తుత వేసవి కాల దృష్ట్యా అడవుల్లో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల విలువైన వన సంపదతో పాటు చిన్న చిన్న జీవరాశులు కాలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, తునికి (బీడీ) ఆకు సేకరణ సమయంలో అటవీ నిబంధనలను పాటించాలని, అడవులను నరకడం లేదా భూములను ఆక్రమించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాటారం సెక్షన్ డి.ఆర్.ఓ. హెచ్. సురేందర్, యామన్ పల్లి సెక్షన్ డి.ఆర్.ఓ. జె. శ్రీనివాస్, దామరకుంట ఎఫ్.ఎస్.ఓ. పి. చంద్రశేఖర్, చింతకాని ఎఫ్.ఎస్.ఓ. ఇ. అర్చన, కాటారం రేంజ్ బీట్ అధికారులు రాజేందర్, జయలక్ష్మి ్య, రాజ్ కుమార్, అశోక్, మొయినుద్దీన్, బి. హరీష్, మోనా కౌసర్, బేస్ క్యాంప్ సిబ్బంది మల్లేష్, డ్రైవర్ మహమూద్ మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

**కాటారం తహశీల్దార్ నాగరాజు కొత్తపల్లి,**
**రేగులగూడెం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

కాటారం, మే 7,ప్రభాతవార్త



రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కాటారం తహశీల్దార్ నాగరాజు ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని కొత్తపల్లి మరియు రేగులగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం సేకరణ తీరును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. అనంతరం కేంద్రాల నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని, గోనె సంచుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా మిల్లుల ట్యాగింగ్ ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన ధాన్యాన్ని కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా, వెంటనే లారీల్లో లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలని (ట్రాన్స్‌పోర్టేషన్) ఆదేశించారు. తద్వారా తదుపరి కొనుగోళ్లకు స్థల ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## కాటారం రైతు వేదికలో పీఎం కుసుమ్ పథకం

**సోలార్ శక్తి రైతులకు బూస్ట్**

కాటారం, మే 7, ప్రభాతవార్త

సోలార్ శక్తి ఆధారిత విద్యుత్ సదుపాయాలతో రైతుల భవిష్యత్తును మార్చే పీఎం కుసుమ్ పథకం వివరాలను అధికారులు తెలిపారు.కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతుల కార్యక్రమంకు ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, మండల వ్యవసాయధికారిణి పూర్ణిమ, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, కాటారం, గంగారం, చిద్నెపల్లి ప్రాంతాల వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు, గ్రామస్తుల సమక్షంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం గురించి వివరంగా తెలిపారు. ఈ పథకం రైతులకు సౌర శక్తి ఆధారిత విద్యుత్ సదుపాయాలను అందించి, వ్యవసాయ ఖర్చులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కార్యక్రమంలో పథకం యొక్క ముఖ్య కాంపోనెంట్ల గురించి అధికారులు వివరించారు.కాంపోనెంట్ఏ...చిన్న సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటురైతులు తమ భూముల్లో 500 కిలోవాట్ల వరకు చిన్న సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను విద్యుత్ సంస్థలకు అమ్మి ఆదాయం పొందవచ్చు. ప్రభుత్వం 30!! సబ్సిడీ, బ్యాంకులు 30!! రుణం అందిస్తాయన్నారు. మిగిలిన 40!! రైతులు భరించాలన్నారు.కాంపోనెంట్ సీ..ఇప్పటి విద్యుత్ పంపులను సోలార్‌గా మార్చడంఇప్పటికే ఉపయోగిస్తున్న డీజిల్ లేదా విద్యుత్ పంపులను సోలార్ పంపులుగా మార్చుకోవడానికి పూర్తి సబ్సిడీ అందిస్తారన్నారు. 7.5 హార్స్ పవర్ వరకు పంపులకు రూ.1.9 లక్షల వరకు సహాయం, ఇలా మార్చుకుంటే ఇంధన ఖర్చు ఆదా, పర్యావరణ స్నేహపూర్వకం అన్నారు.ఈ పథకాల ద్వారా రైతులు విద్యుత్ బిల్లుల నుంచి బయటపడి, స్వయం సమృద్ధి సాధించవచ్చని అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు స్థానిక ఎన్ పీడీసీఎల్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యుత్ భద్రత వారోత్సవాల్లో సేఫ్టీ వీక్విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా సేఫ్టీ వీక్‌లో భాగంగా విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. విద్యుత్ తీగలకు దగ్గరలో వ్యవసాయ పనులు చేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పొయ్యలు వేయడం వంటి ప్రమాదాలను నివారించే చర్యలు, మౌలిక నియమాలు గురించి రైతులకు, గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది పైగా పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతుల అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.



## గోదావరి ఎత్తిపోతల పథకాలు వెంటనే ప్రారంభించాలి

**కుల సంఘాల జేఏసీ డిమాండ్**

కాటారం, మే 7, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో 2008 సంవత్సరంలో గోదావరి నదిపై శంకుస్థాపన చేసిన 8 ఎత్తిపోతల పథకాలను వెంటనే ప్రారంభించాలని కుల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జిల్లా కుల సంఘాల జేఏసీని ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లాలోని సమస్యలను విడుదలవారీగా పరిష్కరించాలని, లేకపోతే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని జేఏసీ చైర్మన్ పీక కిరణ్ స్పష్టం చేశారు.గ్రామీణ అభివృద్ధి పథకాలకు సమావేశంలో కీలక తీర్మానాలు ఆమోదించారు. మల్హర్ మండలంలోని ఏఎం ఆర్, ఒసీపీ ద్వారా నష్టపోయిన కాపురం గ్రామంలో సొంత భవనాలు నిర్మించాలని, దేవదుల గోదావరి జలాలతో బొర్లగూడెంలో 2 టీఎంసీల నీటి రిజర్వాయర్ ఏర్పాటు చేసి 14 గ్రామ పంచాయతీలకు సాగునీరు అందించాలన్నారు. మంథని నియోజకవర్గంలో నిధులు కేటాయించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. వలిమెల, బొర్లగూడెం గ్రామాల్లో 20 పడకల దవఖానను మంజూరు చేయాలన్నారు. ఇచ్చంపల్లి వద్ద జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కమిటీ తీర్మానించినట్లు పేర్కొన్నారు.పై సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని జేఏసీ నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జేఏసీ కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్, కోకన్వీనర్లు రామగిరి రాజు, ఐతు బాపు, సుంకరి మల్లేష్, చకినాల ప్రశాంత్, ఆత్కూరి శ్రీధర్, చంద్రగిరి వినోద్, వావిళ్ళ సారయ్య పాల్గొన్నారు.

## వడదెబ్బతో చికిత్స పొందుతూ రైతు మృతి

మొగుళ్ళపల్లి, మే 7, ప్రభాత వార్త:



వ్యవసాయ పనులు చేస్తుండగా వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రైతు మోడె బాపురావు అనే రైతు తన వ్యవసాయ భూములు సాగుచేసిన మొక్కజొన్న పంట చేన్లో ఈనెల 1 తేదీన పనులు చేస్తున్న క్రమంలో ఎండ తీవ్రతతో వడదెబ్బతో అస్వస్థకు గురయ్యాడు.దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హనుమకొండ ప్రవేట్ హాస్పిటల్ కు తరలించి ట్రీట్మెంట్ చేస్తుండగా గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. రైతు బాపూరావు మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతునికి భార్య కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్ష పదవి బీసీలకు దక్కేనా..!?




బచ్చన్నపేట, మే 7 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షపదవి ఎవరికి దక్కనుందనే అంశం ప్రస్తుతం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఈసారి మండల అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి కేటాయించే అవకాశాలపై పార్టీశ్రేణుల్లో జోరుగా చర్చసాగుతోంది. పార్టీబలోపేతానికి గ్రామస్థాయిలో కృషిచేసిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు. బీసీ వర్గాలకు చెందిన పలువురు నేతలు అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకుని ఇప్పటికే అధిష్టానం దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీసీవర్గాల మద్దతు కాంగ్రెస్‌పార్టీకి కీలకంగా మారిందని, అందుకే ఈసారి సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే మండలఅధ్యక్ష పదవికి పలువురు సీనియర్ నేతలు పోటీలో ఉండటంతో తుదినిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తిగా మారింది. పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం ఇస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## ఉపాధిహామీని సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీవో కావ్య శ్రీనివాస్



నర్మెట, మే 7 ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోని ఇతర ఆదాయం పొందాలని ఎంపీడీవో కావ్యశ్రీనివాస్ అన్నారు. గురువారం నర్మెట మండలకేంద్రంలోని ఊరచెరువులో మట్టితీస్తున్న కూలీలను సందర్శించి కూలీలకు పలుసూచనలు చేశారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతీఒక్కరూ కనీసం 30రోజుల కూలి పని తప్పక చేయాలని ఆమె సూచించారు. వివరాలను కూలీలను ఈసీలను అడిగి తెలుసుకొని కూలీలకు పలుసూచనలు సలహాలు అందజేశారు. కాగా, నర్మెట మండల కేంద్రంలోని నర్సరీని సందర్శించి నర్సరీలో వేసిన గ్రీన్‌షెడ్ నర్సరీచూసి సంతృప్తి వ్యక్తంచేశారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉండాలన్నారు. వేసవికాలం సందర్భంగా ప్రతీమొక్కను బతికించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆకుల వెంకట మల్లికార్జున్, స్థానిక సర్పంచ్, సర్పంచుల మండలఫోరం అధ్యక్షుడు గోపగోని శ్రీధర్‌గౌడ్, ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ఎస్.అంజయ్య, దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ బుస అంజయ్య, పంచాయతీ కార్యదర్శి ఖాజా నసిరుద్దీన్, ఈసిటి ఏఎఫ్ఏ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లిపల్లిలో సీసీ రోడ్ల ఏర్పాటు

దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త

మల్రిపల్లి గ్రామంలో మంజూరైన మూడు లక్షల సీసీ రోడ్లను ఎస్సీ కాలనీలో డ్యాగం సుజాత సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వారునడ మెంబర్ కుక్కముడి రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, కుక్కముడి రాజు, బిక్షపతి, మాన కుమారస్వామి, మైదం స్వామి, ఇల్లందుల ప్రశాంత్, మైదం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలును వేగవంతం చేయాలి



దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని మహ్మదాపురం సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం, గిర్నిబావిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా రైతులు అమ్మకాల కోసం అక్కడే ఉంచిన మక్కలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌తో కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. ట్రాన్స్‌పోర్టు ఇంచార్జి విష్ణుతో మాట్లాడి కేంద్రాలకు మూడు లారీల చొప్పున తెప్పించారు. ట్రాన్స్‌పోర్టు పట్ల అశ్రద్ద చేయవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని నిర్వాహకులతో అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమేష్, డైరెక్టర్లు నాంపెల్లి సుధాకర్, జరుపుల శ్రీను, రవి, రైతులు ఏడాకుల ఉమామహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి నూతన గృహానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



నెక్కొండ, మే 7, ప్రభాతవార్త

మండలంలోని సాయిరెడ్డిపల్లి నరగామంలో 12లక్షల ఈజీఎస్ నిధులతో అంగన్వాడి నూతన భవనానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్, సాయిరెడ్డిపల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్, కుమార్, శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏ జి పి బండి శివకుమార్, పత్తిపాక సర్పంచ్ సామ్య నాయక్, బంజర పెల్లి సర్పంచ్ భూక్య రమేష్‌లతో పితకాల బోర్డు సర్పంచ్ బాదావ్ సూర్య భాయ్, గుట్లకొండ సర్పంచ్ జనార్దన్ నాయక్, ఉప సర్పంచ్ పెండ్లి రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ, రెడ్ల వాడ ఎంపిటిసి మాలోత్ రవి, నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, శివలాల్, రగోత్తం రెడ్డి, రమేష్, రాజు, సురేష్,నారాయణ,మహేందర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

బచ్చన్నపేట, మే 7 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో బీజేపీ బూతుఅధ్యక్షులు జంజాల సురేష్ తండ్రి జంధ్యాలయాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రనాయకులు బల్ల శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, జిల్లానాయకులు బొజ్జపల్లి సుభాష్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధానకార్యదర్శి గద్దరాజు, వార్డ్‌మెంబర్ ఏలా రాజశేఖర్, నాయకులు రవీంద్రచారి, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు ఫైనాన్స్ కార్పొరేషన్‌పై హర్షం



నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

వడ్డెరలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై నర్సంపేట పట్టణ కేంద్రంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్‌రెడ్డికి, తెలంగాణ స్టేట్స్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌కి, మహేష్ కుమార్ గౌడ్‌కి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వడ్డెర్లకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు వారికి. వడ్డెర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ఖానాపురం, మే 7, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి కాల్వలో పడటంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన నర్సంపేట శివారులో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన వాంకుడోతు వెంకటేష్(32) మొక్కజొన్నలు దిగుమతి చేసుకొని నర్సంపేట నుండి ఖానాపురం వస్తున్న క్రమంలో సర్వాపురం శివారు పసునూరు కాలువ వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి క్రింద పడటంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా విజయం సాధించాడు. మృతుని తండ్రి బలరామ్‌కు ఇద్దరు కొడుకులు కాగా గత కొన్ని సంవత్సరాల క్రితం చిన్న కొడుకు చెరువులో పడి మృతిచెందగా పెద్ద కొడుకు వెంకటేష్ కూడా ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. చేతికి అందివచ్చిన కొడుకులు ఇద్దరు అకాల మరణం చెందడంతో తల్లిదండ్రుల రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టిస్తుంది. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

## తాటి చెట్టు తొలగింపు పనిలో రైతు దుర్మరణం

అడ్డగూడూరు, మే 07 (ప్రభాత వార్త):



వ్యవసాయ భూమిలో తాటి చెట్టు తొలగింపు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు మీద పడటంతో రైతు దుర్మరణం చెందిన ఘటన మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చుక్క బిక్షం(42) తన వ్యవసాయ భూమిలో సాగు పనులకు అడ్డుగా ఉన్న తాటి చెట్లను కూలీలతో కలిసి తొలగించే పనులు చేపట్టాడు. ఈ క్రమంలో ఒక తాటి చెట్టు ఒక్కసారిగా అదుపుతప్పి బిక్షంపై పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే 108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గద్దర్ విగ్రహం నెలకొల్పాలి

దేవరుప్పుల, మే 7 ప్రభాతవార్త :



ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని సింగరాజుపల్లి గ్రామంలో నెలకొల్పాలని ప్రజాకవి, గాయకుడు సురేష్ మహాజన్ కోరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కొండా ఊర్మిళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గద్దర్ విగ్రహం నెలకొల్పడానికి గ్రామంలో అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# చలో పరేడ్ గ్రౌండ్ మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

మంగపేట మే7, ప్రభాతవార్త.

మంగపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్ గారు మరియు రాష్ట్ర ఎస్టీ మోర్చా అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప, జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణకర్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ జరగనున్న సందర్భంగా మంగపేట మండలం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడం దేశ



ప్రజలు మోడీ నాయకత్వాన్ని మరోసారి విశ్వసించినట్లు స్పష్టమైందన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ బిల్లును తీసుకురావడంతో దేశవ్యాప్తంగా మహిళలు బీజేపీకి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ఉజ్వల యోజన, రైతు సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని వివరించారు. అలాగే తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ "జై శ్రీరామ్ అంటే డబ్బులు వస్తాయా" అంటూ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం అత్యంత బాధాకరమని, ఇలాంటి వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ చల్ల రాంకి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్, సీనియర్ నాయకులు పొదెం రవీందర్, సిద్ద బోయిన సురేందర్, గూడ యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రం వీరన్ కుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లి కొంద సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్ మండల కార్యదర్శులు గుండారపు రోహిత్ కుమార్, కాసర్ల మల్లారెడ్డి ఇస్లావత్ శివకుమార్, బూత్ అధ్యక్షులు, కాక లక్ష్మి, క్ర శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# బాలవికాసతో ఆదర్శ గ్రామంగా రూపాంతరం

## ముత్తాపురం సర్పంచ్. కుంజ స్వరూప

గోవిందరావుపేట ప్రభాతవార్త




బాలవికాసతో అభివృద్ధి బాటలుగా, ఆదర్శ గ్రామంగా రూపాంతరం ముత్తాపురం గ్రామ పంచాయతీని ఆదర్శవంత గా తీర్చిదిద్దుదాం అని సర్పంచ్ కుంజా స్వరూప అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన పలువురు సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ కుంజ స్వరూప అధ్యక్షతన మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్ధిని చేకూరుస్తుంది గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతుందని సూచించారు గ్రామాలలో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధి ని సాధించాలని ఒక్కరుగా చేయలేనిది అందరు కలిసి చేస్తే సాధ్యమవుతుంది గ్రామం ఆదర్శ గ్రామం మారాలంటే నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు, కులమత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి. గ్రామం మనది బాధ్యత, మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం సంస్థ ప్రతినిధి రాజకుమార్ సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వినయ్ కుమార్, శంకర్ చెప్పారని అన్నారు. అలాగే బాలవికాస సంస్థ మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా చూసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ నుండి పూర్తి సహకారం అందజేస్తామని గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని ప్రజలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. అందరం కలిసి ఊరు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలవికాస ప్రతినిధులకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంక సంధ్య, పంచాయతీ కార్యదర్శి లలిత, వార్డు సభ్యులు, సిబ్బంది, అన్ని పార్టీల నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోయిల గూడాలలో వైద్య శిబిరం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తి కోయాల గిరిజన ఆవాసాలైన తొర్రి చింతలపాడు, రోలుబండ గిరిజన గూడల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. శ్రీకాంత్ తెలిపారు. తొర్రిచింతలపాడు యందు (37) మందికి రోలు బండ యందు (49) మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంతకు పూర్వమే నమోదు చేసుకున్నటువంటి గర్భవతులను పరీక్షి ంచి వారి ప్రసవ తేదీలకు అనుకూలంగా ఆసుపత్రులకు తీసుకొచ్చే విధంగా ఆరోగ్య విద్యను అందించడం జరిగిందని, అదేవిధంగా కొత్తగా ఇద్దరు గర్భవతులను గుర్తించి వారికి టిడి వ్యాక్సిన్ ను అందించారు. ఈ వైద్య శిబిరంలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ కూడా అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 05 సంవత్సరము లోపు పిల్లలందరికీ వయస్సు ఆధారంగా వ్యాధి నిరోధక టీకాలను వేశామని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. పిల్లలకు ఇవ్వవలసిన టీకాల గురించి వివరించి వారిని సకాలంలో ఉప కేంద్రానికి తీసుకొని వచ్చి టీకాలు ఇప్పించాలని కోరారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోర్టేబుల్ చెస్ట్ ఎక్స్ రే మిషన్ ద్వారా గూడాలలో (16) మందికి క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించగా నలుగురు అనుమానితులను గుర్తించడం జరిగిందనీ, అదేవిధంగా కీటక జనిత వ్యాధుల నియంత్రణల లో భాగంగా మలేరియా వ్యాధి లక్షణాలు లేని వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రతి ఒక్కరికి మలేరియా శిధిగ పరీక్షలు నిర్వహించగా అందులో ఎవరికీ గాని వ్యాధి లక్షణాలు లేనట్లుగా తెలియజేశారు. వేసవికాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా పనికి వెళ్లే వారు తెల్లకైన నూలు దుస్తులను ధరించి పని చేయవలసిందిగా, తలకు ఎండ వేడి తగలకుండా వస్త్రాన్ని చుట్టుకోవాల్సిందిగా కోరుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న వేళలో పిల్లలను ఇంటి వద్దనే ఉండే విధంగా తల్లులు జాగ్రత్త వహించాలని, తరచూ నీటిని తీసుకోవలసిందిగా సూచిస్తూ వారికి అందుబాటులో ఓ. ఆర్ .ఎస్ .డిపోలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపి, ఇతరాత్రా ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ పి హెచ్ నవీన్, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, స్వప్న, మోతిలాల్, టిబి ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోళి, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామప్ప సరస్సులో పరిమితికి మించి బోట్ లు నడపరాదు ఎస్సై చల్ల రాజు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



బోటు పరిమితికి మించి పర్యాటకులను ఎక్కించుకొని బోటు షికారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చల్ల రాజు బోట్ డ్రైవర్లను హెచ్చరించారు. మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప చెరువు దగ్గర ఉన్నటువంటి బోటు ఆపరేటర్లకు మరియు అక్కడ పనిచేసేటువంటి టూరిజం డిపార్ట్మెంట్ సిబ్బందికి గురువారం ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక బోటు యొక్క పరిమితిని దృష్టిలో పెట్టుకొని పరిమితికి మించి పర్యాటకులను బోటు లోకి అనుమతించకూడదని అదేవిధంగా బోటులో ప్రయాణించే ప్రతి పర్యాటకునికి కచ్చితంగా లైవ్ జాకెట్ ను ధరింపజేయాలని సూచించారు. అదేవిధంగా వాతావరణం లో మార్పులు సంభవించినప్పుడు మరియు గాలి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు బోట్లను నడప రాదని తెలియచేశారు. ఎవరైనా పర్యాటకులు లైవ్ జాకెట్ వేసుకోని పక్షంలో సంబంధిత బోటు నిర్వాహకులదే బాధ్యత ఉంటుందన్నారు. అటువంటి కార్యక్రమాలు జరిగినట్లయితే వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఇటీవల జబల్పూర్ లో బర్గీ డ్యాం వద్ద జరిగినటువంటి బోటు ప్రమాదంలో జరిగిన ప్రాన నష్టాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బోటు డ్రైవర్లు తడన్ల సాంబయ్య, చేన్నబోయిన శ్యామ్, పోలీసులు, పర్యాటక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంలో దర్శించుకున్న హైకోర్టు జడ్జి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, యునెస్కో గుర్తింపు పొందినటువంటి పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని హైకోర్టు జడ్జి వాకిటి రామకృష్ణారెడ్డి గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయం పూజారులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. రామప్ప దేవాలయం కార్యనిర్వాహణాధికారి ఇమ్మడి భాస్కర్ జడ్జి ని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. శిల్పకళా ప్రాముఖ్యతను దేవాలయం విశిష్టతను గైడ్ గోరంటల విజయ్ తెలియజేశారు. శిల్పకళా నైపుణ్యత, దేవాలయంలోని వివిధ శిల్ప భంగిమలు అత్యద్భుతంగా ఉన్నాయని జడ్జి కొనియాడారు. వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, దేవాదాయశాఖ సిబ్బంది మార్క సంతోష్, టూరిస్ట్ పోలీసులు, పురావస్తు, పర్యాటక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రామప్ప భూముల కౌలు వేలంపాట

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం భూముల కౌలు వేలం పాట నేడు ఉదయం 11 గంటలకు దేవస్థాన కార్యాలయం ఆవరణలో నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరావుపేట పరిధిలోని భూమికి వర్షాకాలం పంటకు, వెంకటాపూర్ రామంజపూర్, పాలంపేట, బుద్దారం గ్రామాల పరిధిలోగల భూములకు ఖరీఫ్, రబీ కౌలు వేలం పాట నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలుచుకున్న రైతులు నిర్ణీత ధరావత్ సొమ్ము చెల్లించి పాటలు పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

## మల్లంపల్లిలో రైతు ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు

మల్లంపల్లి,ప్రభాతవార్త:



ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రైతు వారోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలో రైతులకు పీఎం కుసుమ్, పిఎం సూర్యఘర్, ఫార్మ్ మెకనైజేషన్‌లో డ్రోన్ల వినియోగం, సన్నవారికాల సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టాలపై ఇన్పుట్ డీలర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎలక్ట్రిసిటీ వెంకటేష్, ఏవో ఎన్. శ్రీధర్, ఏఈవో జ్యోతిరాణి, కావ్య, ఉపసర్పంచ్ అంకం సురేష్ పాల్గొన్నారు. రైతులు తుమ్మల విజయపాల్ రెడ్డి, లక్ష్మణ్ రావు, రూప్‌సింగ్, లింబనాయక్, చింతనిప్పుల వేణు, కూచన పెద్ద రమేష్, ఎం. కొమురయ్య, పోలుదాసరి సురేందర్ తదితరులు హాజరయ్యారు. డీలర్లు అరుణ్, ప్రేమ్‌సింగ్, సీను, పవన్, వేణు, రాజేందర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎగ్గడి అంజయ్య

ప్రభాతవార్త వాజేడు



ములుగు జిల్లా వాజేడు మండల పిఏసిఎస్ చైర్మన్ గా ఎగ్గడి అంజయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పి ఎస్ ఎస్ చైర్మన్ ల పదవికాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పదవి బాధ్యతలు కొనసాగుతున్నట్లు ఉత్తర్వుల పత్రాన్ని అందుకొని సంతకం చేశారు. వారితోపాటు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు పాలకవర్గం సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సత్యనారాయణ స్టాఫ్ అసిస్టెంట్ వడ్లూరు వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, చిలకమర్రి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అంజయ్యనువ్వ సొసైటీ సీఈవో సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన వార్డు సభ్యురాలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 7 :



మండల కేంద్రంలోని 12వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను గుర్తించి, వార్డు సభ్యురాలు కొయ్యల కృష్ణవేణి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లడంతో సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు నూతన విద్యుత్ లైన్లు గురువారం ఏర్పాటు చేశారు .దీంతో 12వ వార్డ్ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య లను పరిష్కరించడంతో హర్షం వ్యక్తం చేశారు . ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సభ్యులకు మరియు విద్యుత్ శాఖ అధికారులకు 12వ వార్డు ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పసర గ్రామంలో మానవ అక్రమ రవాణా నివారణ సదస్సు

**సిస్టర్ మరియా మన్మథ, నిమ్మగడ్డ మహేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన**

**బాలబాలికలు, మహిళలే లక్ష్యంగా అక్రమ రవాణా**

**అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని ,పస్రా గ్రామం,అభ్యుదయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం సెయింట్ మేరీస్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మరియా మన్మథ, వర్డ్ సంస్థ డైరెక్టర్ నిమ్మగడ్డ మహేశ్వరి, సిస్టర్ మేరీ జార్జి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నివారణ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణాకు ఎవరు ఎక్కువగా గురవుతున్నారనే అంశంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలబాలికలు, వయసులో ఉన్న స్త్రీలు, పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలు అక్రమ రవాణా ముఠాల వలలో సులభంగా చిక్కుకుంటున్నారని వివరించారు.చిన్నారి బిడ్డలు ఏ విధంగా కిడ్నాప్ అవుతున్నారో, ఉద్యోగం, పెళ్లి, చదువు పేరుతో మాయమాటలు చెప్పి ఎలా మోసం చేస్తున్నారో వివరించారు. ఈ దురాగతాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సమాజంలో స్త్రీ పురుషులు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తమ చుట్టుపక్కల జరిగే అనుమానాస్పద కదలికలను గమనించాలని కోరారు. కొత్త వ్యక్తులను నమ్మి పిల్లలను ఎక్కడికీ పంపవద్దని, అపరిచితులతో మాట్లాడవద్దని పిల్లలకు చెప్పాలని తెలిపారు.అనుమానాస్పద ఘటనలు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సిస్టర్ మరియా మన్మథ సూచించారు. మానవ అక్రమ రవాణా అనేది ఆధునిక సమాజానికి పట్టిన చీడపురుగు అని, ఇది ఒక రకమైన ఆధునిక బానిసత్వమని ఆమె పేర్కొన్నారు.దీనిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో గ్రామ మహిళలు, యువతులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన పొందారు.

## కాంగ్రెస్ నేత ఇంటి ముందు క్షుద్ర పూజలు

**భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు**

టేకుమట్ల మే 7 ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని సోమన్నపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు. ఓ కాంగ్రెస్ నేత ఇంటిముందు క్షుద్ర పూజలు చేశారు. సోమన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గొల్లపల్లి శ్రీనివాస్ ఇంటి ముందు బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నల్ల గుడ్డలో నిమ్మకాయలు, కోడిగుడ్లు, ఎండుమిర్చి, కుంకుమ, జీడిగింజలు, నల్ల బొగ్గు కలిపి గుడ్డలో కట్టి గడప ముందు పెట్టినారు. కుటుంబ సభ్యులు గురువారం ఉదయం తెల్లవారుజామున లేచి చూసేవరకు ఇంటి ఇంటి ముందు నల్ల గుడ్డలో మూట కనబడటంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై. మూటనిప్పేసరికి జీడిగింజలు, కోడిగుడ్లు, ఎండుమిర్చి, కుంకుమ ఉన్నాయి. మా కుటుంబాన్ని భయపెట్టాలని ఉద్దేశంతో ఇలాంటి పనులకు చేస్తున్నారని. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.






## 8న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి**

ములుగు జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:



మే 8వ తేదీన శుక్రవారం రోజున హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా జాబ్ మేళాను ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఉత్తీర్ణత సాధించిన ములుగు జిల్లా యువతీ యువకులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మ్యానుఫ్యాక్చరింగ్, డిజిటల్ మీడియా, హెల్త్ కేర్, బిజినెస్ సర్వీస్, లాజిస్టిక్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ సెక్టార్, కస్టమర్ కేర్ సర్వీస్, హాస్పిటాలిటీ, తదితర రంగాలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలవని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యా అర్హత ఇతర ధ్రువీకరణ పత్రాలతో నేరుగా మెగా జాబ్ మేళాకు హాజర అవ్వాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## రేపు జగ్గన్నపేటలో ప్రజా దర్బార్

**పాల్గొననున్న మంత్రి సీతక్క**

ములుగు జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:



ములుగు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పరిపాలన మరింత దగ్గర కావడానికి చర్యలు వేగవంతమవుతున్నాయి. ఒకవైపు గ్రామస్థాయిలో ప్రజా దర్బార్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోవైపు సమీకృత కలెక్టరేట్ భవనం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ రెండు అంశాలపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రత్యేకంగా దృష్టి సారించారు.జగన్నపేటలో ప్రజా దర్బార్......రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మే 8న ములుగు మండలం జగన్నపేటలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా హాజరై ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాల అమలు లోపాలు, భూమి, ఆదాయ, పెన్షన్, నీటి సరఫరా వంటి అంశాలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించుకునే అవకాశం కల్పించబడింది. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీపై వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు సూచించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజా దర్బార్‌కు వచ్చే అర్జీదారులకు తాగునీరు, కూర్చునే సౌకర్యం, వైద్య సహాయం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగాధిపతులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.సమీకృత కలెక్టరేట్ పనుల పరిశీలన..... ములుగు గట్టమ్మ సమీపంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం సుందరీకరణ పనులు తుదిదశలో కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. భవనంలో జాతీయ జెండా స్థాపన స్థలం, సమావేశ మందిరం, స్టేట్ బోర్డు, కలెక్టర్ ఛాంబర్, లిఫ్ట్ సౌకర్యం, శౌచాలయాలు, తోటల అభివృద్ధి వంటి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. నిర్ణయించిన గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు మరియు అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ భవనం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలు ఒకేచోట అందుబాటులోకి రావడంతో ప్రజలకు సేవలు మరింత సులభంగా అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.




# ముగిసిన రైతు మేళా

**కల్లాల దగ్గర అసలు రైతులు పడిగాపులు...**
**వడగళ్ల వానకు తడిసి ముద్దైన పంటలు**
**పంట ఆరబెట్టుకుంటున్న రైతులు.**
**రైతు భవిష్యత్తుకు కొత్త దిశ – రైతు మేళా ఆట..**
**ముగింపు మేళా లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




హన్మకొండ బ్యూరో.7 మే ( ప్రభాత వార్త) ఈ నెల 5న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు మేళా హన్మకొండ జిల్లా కేంద్రం లో ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రారంభ ఆర్భాటంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించగ ,చివరి రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముగింపు పలికారు. మొదటి రోజు కాస్త హడావుడి చేసిన.. చివరి రోజు రైతులు లేక రైతు మేళా వేల వేల పోయింది. ఉదయం నుంచి అధికారులు రైతులను సభా ప్రాంగణానికి తరలించే ప్రయత్నం లో నిమగ్నం అయ్యారు.. అస్సలు రైతులు కల్లా ల దగ్గర తడిసిన పంట ధాన్యం అమ్మడానికి అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇటీవల కురిసిన వడగల వానతో దాన్యం తడవగా ఆరబెట్టుకొని మార్కెట్ తరలించే ప్రయత్నంలో రైతు మునిగి ఉన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల రైతు మేళా రైతులేక సాదాసీదా గా రైతు మేళా ముగిసింది అని పలు రైతులు మాట్లాడుతున్నారు. దీనికి తోడు బుధవారం టిఆర్ఎస్ పార్టీ హ నుమకొండ లోనే రైతు సంగ్రామ సభ పెట్టి రైతు మేళా హనుమకొండలో పట్టణ ప్రాంతాల్లో కాదు, రైతుల కల్లల దగ్గర అని సవాలు విసిన సంగతి తెలిసిందే. పండిన ప్రతి గింజ ప్రభుత్వం కొనాలని ,మొక్కజొన్న సైతం ప్రభుత్వం మద్దతు ఇచ్చి కొనవలసిన బాధ్యత ఉందని టిఆర్ఎస్ స్పష్టంగా ప్రకటించడం జరిగింది. దీంతో రైతు మేళా ద్వారా పెద్దగా ఒరిగింది ఏమి లేదని రైతులు ప్రజలు మాట్లాడుతున్నారు...రైతు మేళా ముగింపు విషయాలు...... రైతు భవిష్యత్తుకు కొత్త దిశ – మెగా రైతు మేళా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంత్రులకు ఘనంగా స్వాగతం పలికిన కలెక్టర్లు అధికారులు ఆర్ట్స్ కళాశాల మైదానంలో ని మెగా రైతు మేళా కు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు మెగా రైతు మేళా ప్రాంగణానికి చేరుకోగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు ఎన్. రవి, సంధ్యారాణి, అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. రైతు మేళా ప్రాంగణానికి చేరుకున్న మంత్రులు స్టాల్స్ ను పరిశీలించారు

## మే 12న నర్సంపేటలో ఓంకార్ శతజయంతి ముగింపు బహిరంగ సభ జయప్రదం చేయండి

**మే 07, ప్రభాతవార్త హన్మకొండ టౌన్**

:ప్రజా సంక్షేమం పేరుతో వినాశనకర విధానాలను అమలు చేస్తూ పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న పాలకులకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి అన్నారు. ఈ క్రమంలో ఈనెల 12న నర్సంపేటలో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రచార ఆర్భాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని పత్తి పంట దెబ్బతిని దిగుబడి లేక అప్పుల పాలైన రైతాంగం జిల్లాలో లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంటను పండించి మార్కెట్లో అమ్ముదామంటే కనీస మద్దతు ధర రాని పరిస్థితి నెలకొన్నదని ప్రభుత్వం అరకోరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తూ పరోక్షంగా ప్రైవేటు వ్యాపారులకు దళారులకు వత్తాసు పలుకుతూ అమ్ముకునే విధంగా చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతు వేదికల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మక్కల కొనుగోలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు గోడ్డలి పెట్టు లాగా వారి వ్యక్తి స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని సంపద అందరికీ కాకుండా కొందరికే చెందే విధంగా ప్రశ్నిస్తే అణిచివేతకు గురయ్యే విధంగా చట్టాల రూపకల్పన



జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విలువలను త్యాగాలను ఆదర్శాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం కమ్యూనిస్టులు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యం కావాలని అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ బలంగా కోరుతున్నాడని ఆ క్రమంలో తన వంతు ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగించాలని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను మే 12న నర్సంపేట పట్టణంలో లోని సిటిజెన్ క్లబ్ ఆవరణలో జరుపుతున్నట్లు దీనికి పార్టీ జాతీయ రాష్ట్ర నాయకత్వం వివిధ కమ్యూనిస్టు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, కర్ర రాజిరెడ్డి, మాస్ సావిత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీపురు ఒదయ్య ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ప్రేమలత, కళావతి, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మోదీ సభను విజయవంతం చేయాలి

**ఆత్మకూరు, ప్రభాతవార్త, మే 7:**



హైదరాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 10న జరిగే ప్రధానమంత్రి మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరులో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు, యువత పెద్దఎత్తున సభకు తరలివెళ్లాలని సూచించారు. అలాగే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంత్రి కొండ సురేఖ శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలకు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఏదులాపురం శ్రావణ్ కుమార్, ఇర్సడ్ల సదానందం, బయ్య పైడి రవ్వ, శివప్రసాద్, భయ్యా రాజు, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కుక్కముడి కిరణ్, అల్లి మహేందర్, లకిడే నాగరాజు, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, పిట్టల స్వామి, కోలగని సుధాకర్, పోగుల యాదగిరి, బత్తిని వీరస్వామి, మామునూరి శ్రీనివాస్, బూర దశరథం, బూర రామనాథం, బలబద్ర కైలాసపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పల్లి లో రైతు అవగాహన కార్యక్రమం

**కాజిపేట్ మండల్ మే 7(ప్రభాతవార్త)**

కొత్త పల్లి గ్రామం నందువ్యవసాయ కళాశాల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి అధ్వర్యంలో వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు"రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే రైతు అవగాహన కార్యక్రమం"గ్రామ పంచాయతీ భవనం లో,నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత ఎ.సతీష్, సేద్య పరిజ్ఞాన శాస్రం మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించడం, అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, పచ్చి రొట్ట ఎరువుల ప్రాధాన్యం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేయడానికి ఉపయోగించే పరిజ్ఞానాన్ని పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. డా.రవళి,మృత్తిక శాస్రం, శాస్త్రవేత మాట్లాడుతూ వివిధ పంటల లో వచ్చే తెగుళ్ల ఆశించే పురుగులు వాటి నివారణ చర్యలను, వివిధ రకాల జీవ నియంత్రణ కారకాలను వాటిని ఉపయోగించడం వలన పర్యావర్నణ లో జరిగే మార్పులను గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి,ఎం.సంతోష్, బి.భరత్ వ్యవసాయ విస్తరణ అధికారి కాజీపేట, మండ్నల వారు,మాట్లాడుతూ,ఎరువుల,యాజమాన్యం నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు జనుము, జీలుగా విత్తన లభ్యత రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే సబ్సిడీలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.రవీందర్ రెడ్డి, ప్రోగ్రెసివ్ ఫార్మర్ వ్యవసాయ కళాశా లవిద్యార్థులు,60 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మోదీ సభను జయప్రదం చేయండి



**పరకాల మే 7 (ప్రభాతవార్త )**

ఈ నెల 10న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపునిచ్చారు. గురువారం పరకాల మున్సిపల్ విలీన గ్రామాల్లో గుడిగంటి రఘుపతి ఆధ్వర్యంలో బిజెపి శక్తి కేంద్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ మోడీ మూడోసారి ప్రధాని అయిన తర్వాత మొట్టమొదటిసారిగా తెలంగాణ గడ్డమీద అడుగిడుతున్న సందర్భంగా ప్రధాని మోడీకి రాష్ట్ర ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మోడీ చేస్తున్న కృషిని వివరించారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన,ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను, పథకాలను చేపట్టిందన్నారు. ముఖ్యంగా రైల్వే, జాతీయ రహదారులు, విద్యుత్, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాలకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సుమారు 8 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్టులు,ఎయిమ్స్ ,జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీ పనులు, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల పనులకు శంఖు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని వివరించారు.యావత్తు భారతదేశం మోడీ వైపు బీజీవైపు చూస్తున్న నేపథ్యంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. మే 10న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మోడీ సభకు పార్టీ శ్రేణులు, మేధావులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, ఆకుల లావణ్య శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మెంతుల సురేష్, ఉడుత చిరంజీవి, తడక విక్రం తదితరులు పాల్గొన్నారు

## సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

**పరకాల ఏప్రిల్ 7 (ప్రభాత వార్త )**

వేసవి సెలవుల్లో విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుపక్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని పరకాల సీఐ క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో సూచించారు.



స్నేహితుల ప్రోద ్భలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకో వద్దని పేర్కొన న్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చెరువులు, కుంటల వద్దకు ఎటువంటి రక్షణ సదుపా యాలు లేకుండా వెళ్ళనీయ వద్దన్నారు. పట్టణ ప్రజలు గ్రామాల్లో ఎవరైనా శుభకార్యాలకు, విహారయాత్రలకు వెళ్లినప్పుడు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు. నగదు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. ఇతర గ్రామాలకు వెళ్లినప్పుడు సమాచారం పోలీసులకు అందించాలన్నారు.వేసవిలో ఇంటికి తాళం వేసి బిల్డింగ్ పైన పడుకుంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే రాత్రి వేళల్లో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బెట్టింగులు, మత్తు పదార్థాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# కాంగ్రెస్,బీజేపీ నేతల అవినీతి,అక్రమాలపై బిఆర్ఎస్ శంఖారావం

**30 నెలల కాలంలో ఏం చేశారో**

**ప్రజలకు తెలుసు ఆధారాలతో**

**సహా బయటపెడుతా**

**తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలి పెట్టము**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

వరంగల్ సిటి మే7 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు కాంగ్రెస్,బిజెపి ప్రజాప్రతినిధుల వైఫల్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ప్రాంగణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని,ప్రస్తుత పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.మే 6వ తేదీతో మేయర్, కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగాగడచిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 3్నెలల కాలంలో జరిగిన ప్రతి తప్పును ప్రశ్నిస్తామని నరేందర్ స్పష్టం చేశారు.తప్పు చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని,తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని హెచ్చరించారు.కార్పొరేషన్‌లో కమీషన్ల దందా పరాకాష్టకు చేరిందని ఆయన ఆరోపించారు. కొందరు నేతలకు 6 లక్కీ నంబర్ అయితే 6 శాతం, మరికొందరికి 9 లక్కీ నంబర్ అయితే 9 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.చివరకు బదిలీల కోసం కూడా కమీషన్లు అడుగుతున్న దౌర్భాగ్య స్థితి నెలకొందని ఆయన ఎద్దేవా చేశారు.వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి,మాస్టర్ ప్లాన్ పేరుతో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు.తమకు నచ్చని వారి భూములను గ్రీన్ జోన్లలో పెట్టడం, నచ్చిన వారి కోసం రోడ్ల అలైన్‌మెంట్లు మార్చడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని,విటన్నింటికీ తగిన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలోనే తొలి మేయర్‌గా నేను రాష్ట్రపతి అవార్డు తీసుకున్నాను. గౌరవంగా పదవి నుంచి బయటకు వచ్చాను.గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటో,గత 30 నెలల్లో కాంగ్రెస్,బిజెపిలు చేసిన విధ్వంసం ఏంటో చర్చించడానికి నేను సిద్ధం, మీరు సిద్ధమా?" అని ఆయన సవాల్ విసిరారు.కేవలం మాటలతో కాకుండా,సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పూర్తి పత్రాలతో, సాక్ష్యాలతో ప్రజల ముందుకు వెళ్తామని చెప్పారు.రోడ్ల కబ్జాలు, ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ల వంటి అంశాలపై పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.విమానం నా కోసం ఆగింది.నా పవర్ ఏంటో చూపిస్తా అంటూ అధికారులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. ప్రజలను పీల్చి తింటున్న వారెవరిని వదిలిపెట్టబోమని, త్వరలోనే అన్ని నిజాలను ప్రజల ముందు ఉంచుతామని నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎనమాముల మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ బాబు,బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్,దండు దయాసాగర్ ,కొంతం మోహన్,సోమ రామ బాబురావు,మాజీ ఆర్టిఏ సభ్యులు గోరంట్ల మనోహర్ మాజీ కూడా డైరెక్టర్ మొడం ప్రవీణ్,నీలం రాజు కిషోర్,వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వోకేషనల్ విద్యలో రాష్ట్ర టాపర్ "అంకేశ్వరపు మణిదీప్"కు సన్మానం

గీసుగొండ ప్రభాతవార్త.



ధర్మారం గ్రామానికి చెందిన అంకేశ్వరపు శ్రీదేవి - అనిల్ ల తనయుడు అంకేశ్వరపు మణిదీప్, ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ మైనారిటీ కాలేజ్ (వోకేషనల్) విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం గర్వకారణం.ఈసందర్భంగా ప్రతిభావంతుడైన మణిదీప్ ను స్థానిక కార్పొరేటర్ సుంకరి.మనిషా శివ కుమార్.. ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.మణిదీప్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి స్తూ.. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు.

## గీసుగొండ పీఎసీఎస్ చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు చేపట్టిన రడం శ్రీధర్ కు ఘన సన్మానం

**అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త.



ఈ సందర్భంగా అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు, ప్రజలు రడం శ్రీధర్ పై ఉంచిన నమ్మకం, ఆయన సేవా తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో గీసుగొండ పీఎసీఎస్ సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తూ రైతులకు అండగా నిలవాలని ఆకాంక్షి ంచారు. జిల్లా నాయకులు,గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, జిల్లా నాయకులు అల్లం మఠ్రి రెడ్డి గీసుగొండ ఉప సర్పంచ్ కోట ప్రమోద్, పాకనాటి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ధర్నా

**ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి**

**గోసపెడుతున్నారని ఆవేదన**

**మార్కెట్ చైర్మన్ తీరుపై ఆగ్రహం**

వర్ధన్నపేట/మే 07 ప్రభాత వార్త



మండుటెండలో ధాన్యం కుప్పల వద్ద నిరీక్షి స్తున్న రైతన్నల సహనం నశించింది. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ మొండివైఖరిని నిరసిస్తూ గురువారం రైతులు వరంగల్‌ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించారు. జిల్లా కలెక్టర్ రైతులకు ఇచ్చిన మాటను సైతం బేఖాతరు చేస్తూ, ధాన్యం కొనుగోళ్లను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన రైతులు.నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలని ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్ సత్య శారదా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే 25 రోజులుగా గ్రామంలోని మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కాంటాలు అయిన బస్తాలు సైతం నిల్వ ఉండడంతో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం చేసి 12 రోజు గా కనీసం మార్కెట్ లోకి ధాన్యాన్ని పొయ్యాడానికి స్థలం లేక గ్రామంలోని గతంలో నిర్వహించిన స్థలంలో కుప్పలు నిల్వ చేశారు రైతులు. ప్రస్తుతానికి రైతులు ఇక్కడ ఐకెపి వారిని అధికారులు కొనుగోలు ప్రారంభించమని చెప్పి 3 రోజులు అవుతుంది 1000 గన్ని బ్యాగులు 6 కాంటాలు ఇక్కడికి చేరుకున్న స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ నరకుడు వెంకటయ్య కాంటాలను అడ్డుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ తన పదవిని అడ్డం పెట్టుకుని రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని, తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు మండిపడ్డారు. సమస్యను ప్రశ్నించిన రైతులను బెదిరింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఇప్పటికే మొక్కజొన్న కాంటాలు సకాలంలో జరగక రైతులు సతమతమవుతుంటే, ఇప్పుడు వరి ధాన్యం కొనుగోళ్లలో చైర్మన్ అడ్డంకులు సృష్టించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు తయారైందని వారు వాపోయారు.

**స్తంభించిన ట్రాఫిక్**

రైతుల ఆకస్మిక ధర్నాతో జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఉదయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కాంటాలు మొదలుపెట్టాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం అని రైతులు ఈ సందర్భంగా హెచ్చరించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఘటనా స్థలానికి చేరుకున్న వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన కొనుగోళ్లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పోలీసుల నచ్చజెప్పడంతో రైతులు ధర్నా విరమించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ చైర్మన్ తీరుపై విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

**వరంగల్ వార్త**

## మక్కల కొనుగోలు లో ప్రభుత్వం విఫలం

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**

వరంగల్ సిటి మే7 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పండించిన ప్రతి గింజ కొంటామని చెప్పినప్పటికి మొక్కజొన్నల కొనుగోలులో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య విమర్శించారు. గురువారం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా రైతులను కలిసి వారు చెప్పిన ఇబ్బందులను తెలుసుకోన్నారు.అనంతరం రైతులను ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ మొక్కజొన్నలు అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటలేదు అని విమర్శించారు.రైతుల కొనుగోలు కేంద్రాల్లో వారాల కొద్ది పడిగాపులు పడుతున్నారని మొదటి తూకం పెట్టిన రైతులకు కూడా నేటికి డబ్బులు రాలేదని ఇది చాలా దారుణం అని అన్నారు. కొనుగోలు వెంటనే చేసి రైతులను ఆదుకోవాలని ప్రతి 2000 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.తూకం వేసిన వారం రోజుల్లో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి ఈ నెల 11న ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాలకు సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్శన కార్యక్రమంలో సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య,జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు,కోరబోయిన కుమారస్వామి,మున్యాల సాయిలు,బోళ్ల సాంబయ్య, ఆరూరి కుమార్, రత్నమాల,బషీర్, దుర్గయ్య,ఏరా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూల మలుపుల వద్దముళ్ల పొదలను తొలగింపు

**అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త

.మనుగొండ నుండి రాంపూర్ ద్వారా గీసుకొండ కు వచ్చే ప్రధాన రహదారి ఎస్సారెస్పీ కాలువ సమీపంలో మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ముళ్ళ పొదలు, కంప చెట్లు వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పరిస్థితిని గమనించిన సమాజ సేవకులు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి వెంటనే స్పందించి జెసిబిలను పెట్టి ముళ్ళకంప చెట్లను అల్లం మఠ్రెడ్డి సమక్షంలో తొలగించివాహనదారులకు ప్రమాద రహిత రహదారిగా మార్చారు. అందులకు గాను మూడు గ్రామాల ప్రజలు వారి సమాజ సేవకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్,కందికొండ రాజు , కంబాల అశోక్, కందుకూరి కిరణ్, బోయ అశోక్, మూగల రాజు, బోయ క్రాంతి, బోయ అఖిల్, ఓదెల ప్రశాంత్, మూగల రణదీప్, గిరి శెట్టి కార్తీక్, తడుగుల చందు, కంబాల సన్నీ, పోలబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.



# కాంటా.. రవాణాలో వేగం పెంచాలి

**- ప్రతీ కొనుగోలుకేంద్రానికి ట్రక్ కేటాయింపు**
**- రైతులు తమ వాహనాలను కూడా వాడుకోవచ్చు**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు, ధాన్యం తరలించేందుకు గాను ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదేశించారు. లింగాలఘణపురం, నెల్లుట్ల, వనపర్తి, దేవరుప్పుల మండలం ధరావత్‌తండా, సీతారాంపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతధాన్యం వచ్చింది, ఎంతమందికి టోకెన్ ఇచ్చారు, ఎంత కొనుగోలు చేశారు, లారీలు ఏ టైంకి వస్తున్నాయి, లోడింగ్, ఆన్ లోడింగ్‌కి ఎంత టైమ్ పడుతుందని తదితర వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. లారీతోపాటు కేంద్ర నిర్వాహకులకి సంబందించిన వారు ఎవరైన ఒక్కరు తప్పకుండా ట్రక్‌తోపాటు వెళ్లి మిల్లులలో తొందరగా ఆన్‌లోడ్ అయ్యేలా చూడాలన్నారు. అకాలవర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా రవాణ ఇంకా త్వరగా అయ్యేందుకు కొనుగోలు అయిన ధాన్యాన్ని రైతులు తమ సొంత వాహనాలలో మిల్లులకు తరలించుకునే అవకాశాన్ని కల్పించినట్లు కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాలలోగాని మిల్లులవద్ద గాని ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే రాతపూర్వకంగా తమ దృష్టి కి తీసుకరావాలని, వెంటనే తగుచర్యలు తీసుకుంటామని రైతులకు కలెక్టర్ సూచించారు. సీతరాంపూర్‌లోని మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ వద్ద జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ వర్క్స్ ఎంఉన్నాయని అడిగి తెలుసుకోని కమ్యూనిటీ వర్క్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎక్కువ మంది కూలీలకు పనికల్పించాలన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**



చిల్పూర్, మే 7 ప్రభాతవార్త :

బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం వెస్ట్‌జోన్ పరిధిలోని చిల్పూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్థానిక ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, అధికారులు పోలీస్ కమిషనర్‌కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా సీపీ పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించిన అనంతరం స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకోవడంతోపాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతోపాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్‌లను సీపీ తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈసందర్భంగా సీపీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రతీ కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు, ప్రతీగ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుకరవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీంశర్మ, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ నవీన్‌కుమార్ ఉన్నారు.

- శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్..:

వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం చిల్పూర్ మండలంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీస్ కమిషనర్‌కు తీర్థ ప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రాలను



అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను, ప్రాముఖ్యత, ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలను ఆలయపూజారి పోలీస్ కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీంశర్మ, సీఐ ఏడవల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది..

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





రఘునాథపల్లి, మే 7 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో 15లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో రఘునాథపల్లి మండలానికి 56మంది కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు 56లక్షల 06వేల 496రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుసంక్షేమానికి, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయాలని అనేక రైతుసంక్షేమ పథకాలు అమలుచేస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతుధర కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే వారన్నారు. ఈ విషయాన్నీ రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొంతమంది అధికారం కోల్పోయామనే అక్కసుతో, అధికారంలోకి రావాలనే ఆంక్షతో చౌకబారు విమర్శులు చేస్తున్నారని, సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నిడిగొండ సర్పంచ్ వీరస్వామి, పిఏసీఎస్ చైర్మన్ నరసింహారెడ్డి, తహసీల్దార్ ఎంపీడివో, హౌసింగ్ డీఈ, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇతర అధికారులు, కార్యకర్తలు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్



జనగామ టౌన్, మే 7 ప్రభాతవార్త :

భారత ఎన్నికలసంఘం మార్గదర్శకాల ప్రకారం నెలవారీగా తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### మోడీ భారీ బహిరంగ సభకు రండి



బచ్చన్నపేట, మే 7 ప్రభాతవార్త :

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి హైదరాబాద్‌లోని పరేడ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశఅభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజాసేవలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ సభ కీలకమని నాయకులు పేర్కొన్నారు. సభకు భారీసంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను సభకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రనాయకులు బల్లశ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, జిల్లా నాయకులు బొజ్జపల్లి సుభాష్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండలప్రధాన కార్యదర్శి గద్దరాజు, వార్డ్ మెంబర్ ఏలా రాజశేఖర్, నాయకులు రవీంద్ర చారి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నర్మెటలో ఘనంగా హనుమాన్ మహాయజ్ఞం



నర్మెట, మే 7 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో మాలాధారణ స్వాములు గురువారం హనుమాన్ మహా యజ్ఞాన్ని గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీపాద శర్మ వేదమంత్రాలతో మాలాధారణ స్వాములు హనుమాన్ నామస్మరణతో దేవాలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మునిగింది. పుణ్యావచనం, పంచామృతం అభిషేకం, గణపతి నవగ్రహాల పూజలు, హనుమాన్ మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. నిరాజనం, మంత్ర పుష్పాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమెడపు లక్ష్మారెడ్డి, చిర్ర మైపాల్‌రెడ్డి, మహేష్, రాధాకృష్ణ, అంజిరెడ్డి, చిర్ర వెంకటరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, శ్రీనివాస్, శీను, కుమార్, అజయ్, నిమ్మకంటి బాపిరాజు, రమేష్, శేఖర్, రమణ, ఐలయ్య, రాజు, శీను, నిమ్మ రాజిరెడ్డి, ఉపేందర్, సంజీవులు, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిరోదిద్దాం

## -మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్



నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిరోధించి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్లాస్టిక్ వాడకం నిషేధం పై ఫంక్షన్ హాల్స్, హోటల్స్, టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌లు మాట్లాడుతూ సింగిల్ యూజ్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, స్పూన్లు, ప్లేట్లు, స్ట్రాలు, మరియు120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను హోటళ్లలో వాడకూడదని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల ఏళ్ల పడుతుందని, ఇది భూగర్భ జలాలను కలుషితం చేయడమే కాకుండా మనం ఆహారంతో కూడిన ప్లాస్టిక్ కవర్లను బయటవేయడం ద్వారా పశువులు ఆహారంతో పాటు ప్లాస్టిక్ కవర్లను కూడా తినడం ద్వారా వాటి ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులలో వేడి ఆహారాన్ని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అన్నారు. కావున ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని.. ప్లాస్టిక్‌ను నిషేధించి, మన ఆరోగ్యాన్ని మరియు ప్రకృతిని రక్షించుకుందాం అన్నారు. 15 రోజుల్లోగా హోటల్స్, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలని యజమానులను కోరారు. లేనియెడల నిషేధిత ప్లాస్టిక్ వాడితే జరిమానాలు విధిస్తామని అన్నారు.. ఫంక్షన్ హాల్స్ నందు భోజన సమయంలో పేపర్ ప్లేట్స్ బదులుగా తాటి, అరటి ఆకు ప్లేట్లను వినియోగించే విధంగా యజమానులు శుభకార్యాలు చేసుకునే వారికి అవగాహన కల్పించాలని కోరారు.. ఆరోగ్యవంతమైన సమాజం కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రామకృష్ణ, కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్, ఫంక్షన్ హాల్, హోటల్స్, టిఫిన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులు, ప్లాస్టిక్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## -డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి



నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

మే 10న బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. నర్సంపేట బీజేపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10, 2026న పర్యటించనున్నారని, ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 3:00 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారుమహిళలు, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు, దక్షిణాది రాష్ట్రాలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ సభ. పార్లమెంట్‌లో 33 మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలో 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసి, రైతులను, మహిళలను, నిరుద్యోగులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై జనంలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని, బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని చాటిచెప్పేందుకే ఈ సభ. ప్రధాని మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులు పాల్గొంటారని కాబట్టి నర్సంపేట నియోజకవర్గం నుండి మహిళలు, యువత, రైతులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, నియోజకవర్గం బిజెపి నాయకులు జూలూరి మనీష్ గౌడ్, వనపర్తి మల్లయ్య, కోమల్ రెడ్డి, పాలడుగుల జీవన్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, వివిధ మండలాల ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు, యువ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు జాప్యంపై రైతుల రాస్తారోకో



నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త

మొక్కజొన్న పంటను కొనుగోలు చేయకపోవడంతో నెల రోజులుగా వందలాది లారీలు, ట్రాక్టర్లతో రోడ్డు మీద నిరీక్షిస్తున్న నల్లబెల్లి మండల రైతులు గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మార్కెట్ యార్డు వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో విసిగిపోయిన రైతులు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రోడ్డుపై మొక్కజొన్నను తగలబెట్టి, పారబోసి తమ ఆగ్రహాన్ని, ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నల్లబెల్లి మండల రైతులు పాల్గొన్నారు. మండల కార్యదర్శి దామ సాంబయ్య, మండల సహాయ కార్యదర్శి కా. మార్త నాగరాజు మాట్లాడుతూ రైతు నాలుగు నెలలు చెమట చిందించి పండించిన మొక్కజొన్నను అమ్ముకునే దిక్కులేక రోడ్డు మీద తగలబెట్టుకునే దుస్థితి దాపురించింది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి. మక్కాలో దిగుమతి చేసుకొని రైతులను ఆదుకోవాలి. కల్లాలలో ఉన్న మొక్కలను కూడా ఎలాంటి షరతులు, జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి. పండించిన మొక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేయకపోతే రైతులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతాం. కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తాం. బారులు తీరిన వాహనాలను చూసైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలి. ఇప్పటికే రైతు వడ్డీల భారంతో, పెట్టుబడి నష్టంతో కుంగిపోయి ఉన్నారని హెచ్చరించారు. రైతుల ఆందోళన ఉధృతం కావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో గారు రైతులతో చర్చించి, రేపటి నుండే నల్లబెల్లి మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు ప్రక్రియను ప్రారంభిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. లేకుంటే కొనుగోలు చేయకుంటే పెద్ద ఎత్తున రైతులందరూ కలిసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# 16న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులంలో కౌన్సిలింగ్

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ సంఘ కార్యాలయం, వరంగల్ రీజియన్. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంబంధించిన కళాశాలలందు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో) గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఎంపికకు అడ్మిషన్ కౌన్సిలింగ్ ఈ నెల 16న నిర్వహించనున్నట్లు రాజీనల్ కోఆర్డినేటింగ్ అధికారి వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. నర్సంపేట, వరంగల్ గిరిజన విద్యాసంస్థ గురుకుల బాలుర కళాశాల - నర్సంపేట, వరంగల్ జిల్లా పై కళాశాలలలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు తమ టి.సి, మెమో, బోనాఫైడ్, కుల ధృవీకరణ పత్రాలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో 16న ఉదయం 10:00 గంటలకు ప్రాదేశిక సమన్వయ అధికారి (ఆర్.సి.ఒ) కార్యాలయం, వరంగల్ నందు జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావలెనని తెలిపారు.

# వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

వీవోఏల సమస్యలను ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కరించాలని వీవోఏల గౌరవ అధ్యక్షుడు బోళ్ల బలయ్య అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల పరిధిలో వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్నటువంటి గ్రామ సంఘం సహాయకులు (వీవోఏలు) ఆశాజ్యోతి మండల సమైక్యాలో ఏపీఎం తిలక్, ఎంఎస్‌ఓటి వారికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసరధరాలు రోజురోజుకు పెరుగుతున్న మేము చాలీచాలని వేతనాలతో కుటుంబం గడపడం చాలా కష్టతరంగా మారిందని అలాగే పని భారం ఎక్కువ అవుతుందని ప్రభుత్వం ఏ పథకం పెట్టిన అన్ని మాతోటే ఆన్లైన్ చేయించడం జరుగుతుందని ఇట్టి పని భారాన్ని తగ్గించి మాకు కనీస వేతనం చట్టం ప్రకారం గౌరవ వేతనం ఇవ్వాలని ఇట్టి సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ క్యాక్రమంలో మండల అధ్యక్షురాలు సుధా కార్యదర్శి మంజుల , ఆమని, అస్మా, పర్వీన్, మహేందర్, రమేష్, శరత్ బాబు, వెంకటేష్, కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ కుసుమ్ స్కీమ్‌పై అవగాహన



చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

మండలంలోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ సోలార్ కుసుమ్ స్కీమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, సోలార్ విద్యుత్‌ను పంపు సెట్లకు వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో వీ.శ్రీధ్, వీ.సంపత్, ఏవో సీహెచ్ గోపాల్‌రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# లాడ్జిల్లో నిఘా పెంచండి

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**లాడ్జ్ యజమానులకు కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశం**

**సీసీ కెమెరాలు, రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి**

మహాదేవపూర్, మే 7, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని లాడ్జిల్లో ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ హెచ్చరించారు. గురువారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక లాడ్జ్ యజమానులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల



పరిరక్షణలో భాగంగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. లాడ్జికి వచ్చే ప్రతి కస్టమర్ పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని డీఎస్పీ స్పష్టం చేశారు. గదులు అద్దెకు ఇచ్చే ముందు కస్టమర్ పేరు, చిరునామా, ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వారి మొబైల్ నంబర్‌ను సేకరించడంతో పాటు, ఏ పని నిమిత్తం వచ్చారనే విషయాన్ని కూడా అడిగి తెలుసుకోవాలి అని ఆయన సూచించారు. ప్రతి లాడ్జిలో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని యజమానులను ఆదేశించారు.

పోలీసుల తనిఖీ సమయంలో రిజిస్టర్లతో పాటు సీసీ కెమెరా ఫుటేజీని అందుబాటులో ఉంచాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లాడ్జికి వచ్చినా లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే లాడ్జి యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. లాడ్జి పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యానిదేనని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమషా రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది, లాడ్జ్ యజమానులు పాల్గొన్నారు.

## పాదయాత్ర తో కొండగట్టుకు బయలుదేరిన కాసింపల్లి యువకులు

భూపాలపల్లి టౌన్, మే 07, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపాలిటీ కాసింపల్లి గ్రామానికి చెందిన చల్లూరుపల్లి యువకులు చల్లూరి మహేష్, రాయం చందు, బౌతు రాకేష్ ముగ్గురు యువకులు హనుమాన్ అర్ధమండల దీక్ష తీసుకొని గురువారం కాశీంపల్లి నుండి వేములవాడ కొండగట్టుకు పాదయాత్ర తో బయలుదేరారు.. వారు ఈ పాదయాత్ర చేయడం ఇది రెండవసారి గ్రామస్తులు హనుమాన్ దీక్ష తీసుకొని సుమారు 200 కిలోమీటర్ల పాదయాత్రతో కొండగట్టులో వెలసిన అంజన్న దగ్గరికి కోరిన మొక్కులు తీరడం వల్ల ఈ పాదయాత్ర చేయడం జరుగుతుందని స్వాములు తెలిపారు..

## పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోమ శాంత కుమార్

**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి**

**సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని హామీ**

మహాముత్తారం, మే 7, ప్రభాతవార్త



మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా సోమశాంత కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రజా ప్రతినిధులకు మరియు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు కావాల్సిన రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సొసైటీ కార్యకలాపాల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తామని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి, లాభాల బాటలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, సీఈఓ మార్క శ్రీధర్ గౌడ్, స్థానిక నాయకులు మరియు రైతులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఎస్పీ మండల కమిటీ నియామకం

**మండల అధ్యక్షునిగా జనగామ మహేష్,**

**ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి వినోద్**

మహాముత్తారం, మే 7, ప్రభాత వార్త



మహాముత్తారం మండలంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమాకుమార్ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ మహా ముత్తారం మండల అధ్యక్షులుగా నిమ్మగూడెం గ్రామానికి చెందిన జనగామ మహేష్ ను, మండల ప్రధాన కార్యదర్శి గా స్తంభంపల్లి (పి పి) గ్రామానికి చెందిన చంద్రగిరి వినోద్ లను మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు నియమించడం జరిగిందని గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బహుజన్ సమాజ్ పార్టీని గడపగడపకు తీసుకువెళ్లి మహనీయుల ఆశసాధనే లక్ష్యంగా ముందుకు సాగడంతో పాటు వారు మనకు చూపిన మార్గంలో మా యొక్క ప్రయాణాన్ని కొనసాగిస్తామని, వారు అన్నారు మా యొక్క నియామకానికి సహకరించిన మంథని నియోజక వర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ కి మంథని నియోజక వర్గ అధ్యక్షులు రాజబాబుకి మంథని నియోజక వర్గ కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల, మే 6 ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని రాంనగర్ కాలానికి చెందిన ఆరెపల్లి కొమురమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి , ఓదార్చారు. కొమురమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెం గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ ,మండల నాయకులు ఆరెపల్లి సమ్మయ్య, కట్కూరి కుమార్ (గని ),కట్కూరి సారయ్య ,మేడిపల్లి శ్రీనివాస్ ,గుండా సురేష్ ,నేపాలి రాజేష్ తదితరులు ఉన్నారు.

## మద్దులపల్లిలో గుప్పుమంటున్న గుడుంబా

**విచ్చలవిడిగా విక్రయాలు చోద్యం**

**చూస్తున్న ఆప్కారి శాఖ అధికారులు**

**చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ జిల్లా**

**పూతల నవీన్ డిమాండ్**

మహాదేవపూర్, మే 7, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం మద్దులపల్లి లో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయని వివిధ గ్రామాల నుండి కొంతమంది వ్యక్తులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబాని పూర్తిగా నిషేధించినప్పటికీ సంబంధిత ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నాయకులు పూతల నవీన్ అన్నారు. గుడుంబా విక్రయిస్తున్న వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. గుడుంబా అమ్మడం వలన కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు విక్రయ దారులపై చర్యలు చేపట్టి గుడుంబాను నిర్మూలించాలని కోరారు.

## కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్‌గా పీక కిరణ్ ఏకగ్రీవ ఎన్నిక

కాటారం, మే 7, ప్రభాతవార్త




జిల్లా కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్‌గా పీక కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, రజక సంఘం, మాల మహానాడు, లంబాడి హక్కుల పోరాట సమితి, తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, నేతకాని మహార్, సిపిఎం వంటి ఎనిమిది సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా చైర్మన్‌గా పీక కిరణ్, కన్వీనర్‌గా అజ్మీరా పూల్ సింగ్ నాయక్, కోకన్వీనర్లుగా రామగిరి రాజు, ఐత బాపు, సుంకరి మల్లేష్, వేమునూరు జక్కయ్య, ఆత్కూరి శ్రీధర్, సకినాల ప్రశాంత్, చంద్రగిరి వినోద్, వావిళ్ళ సారయ్య, మడే కుమార్, పక్కల రాజబాబు, జక్కు శ్రవణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా స్థాయిలో కుల సంఘాల సమన్వయానికి దోహదపడతాయని నాయకులు అభిప్రాయ పడ్డారు. రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, కులాల సంక్షేమం విషయాల్లో ఐక్యంగా పోరాటం చేస్తామని చైర్మన్ పీక కిరణ్ స్పష్టం చేశారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిటిసి

చిట్యాల, మే 7 ప్రభాతవార్త:

మండల కేంద్ర శివారు రామ్ నగర్ కాలనీకి చెందిన ఆరెపల్లి కొమురమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కటుకూరు పద్మ నరేందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్ల కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మచ్చలేని మహనీయుడు కేసీఆర్

-బోనస్ అంతా బోగస్..

-ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్

-రైతు సంగ్రామ సభ విజయవంతం

-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ఈ నెల 6న వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. తారక రామారావు నిర్వహించిన రైతు సంగ్రామ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నేతల్లో వణుకు పుట్టిందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మచ్చలేని మహనీయుడు కేసీఆర్ అని అలాంటి వారి కుటుంబంపై అవాకులు చెవాకులు పెలితే కొడకల్లారా.. మీ నాలుక చీరుస్తానని తీవ్ర స్థాయిలో విరుచకపడ్డారు. బీఆర్ఎస్ రైతు సంగ్రామ సభను నీరుగార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మేళా అని సమావేశాలు నిర్వహించినా అక్కడ ఖాళీ కుర్చిలే దర్శనమిచ్చాయని ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వరంగల్‌లో సభ నిర్వహించకుండా అధికార పార్టీ నాయకులు అనేక రకాలుగా అడ్డంకులు సృష్టించినా సభ నిర్వహించామని సభకు హాజరైన ప్రజలను చూసిన కాంగ్రెస్ నాయకుల గుండెలు జారీనట్లు అయ్యాయని అన్నారు. 2022లో వరంగల్‌లో రాహుల్‌గాంధీతో నిర్వహించిన సభలో రైతు డిక్లరేషన్ ప్రకటించినా నేటి వరకు ఏ ఒక్క హామిని అమలు చేయలేదని మండిపడ్డారు. రైతుబంధు, రైతుభరోసా నిధులు ఇవ్వకుండా రెండు దఫాలుగా ఎగనామం పెట్టి ఇప్పుడు ఒక ఏకరానికి డబ్బులు వేసి మేమే రైతు భరోసా వేశామని ప్రగల్బాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. 2లక్షల రైతు రుణమాఫిని ఏకకాలంలో చేస్తామని చెప్పి తూతూ మంత్రంగా కొందిరికి మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కేసీఆర్ హయాంలో చెక్‌డ్యాంలు కట్టడంతో భూగర్బ జలాలు పెరిగి నాడు వేసవిలో కూడా నీరు పారిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న నెలరోజులుగా ఎండలో మాడిపోతున్నాయని కొనేనాదుడే కరువైయ్యారన్నారు. గన్ని బ్యాకులు కూడా సరఫరా చేయలేని ప్రభుత్వం రైతులను ఎలా ఆదుకుంటుందని ప్రశ్నించారు. బోనస్ అంత బోగస్ అని ఏ ఒక్క రైతుకు బోనస్ అందడంలేదని, కౌలు రైతులకు కూడా బోనస్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గతంలో రైతు మరణిస్తే ఒక గుంట భూమి ఉన్నా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని గుర్తుచేశారు. ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్‌పై ఎన్ని కమిషన్‌లు వేసినా కడిగిన ముత్యంలా కేసీఆర్‌కు నివేదిక ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే మా లక్ష్యమని అన్నారు. రైతువేదికలు కట్టించామని క్లస్టర్ పరిధిలో ఏఈవోలను నియమించామని రైతులకు అనేక సౌకర్యాలు కల్పించామని అన్నారు. రైతులను హరిగోస పెడుతున్న కాంగ్రెస్ నాయకులకు రోజులు దగ్గర పడ్డాయని త్వరలో వారికి రైతులే సరైన బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, వెంకన్న, రఘు, యాకుబ్, అంబరీష తదితరులు పాల్గొన్నారు.




## బాల్యతండాలో ఘనంగా అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి



బయ్యారం,మే7,ప్రభాతవార్త: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 102వర్ధంతిని పురస్కరించుకొని గురువారం బయ్యారం మండలం బాల్యతండాలో అల్లూరి విగ్రహం వద్ద ప్రగతిశీల యువజన సంఘం, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీల ఆధ్వర్యంలో పివైఎల్ మండల అధ్యక్షుడు రమేష్ జెండా ఆవిష్కరించగా బయ్యారం మాజీ సర్పంచ్ మంగ్య, నందగిరి వెంకటేశ్వర్లు, సక్రు, సంగీత దర్శకులు అంగోతు బీమ్స్ తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాటి బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్య్ర పోరాటంలో మృతిచెందిన అల్లూరి సీతారామరాజు నేటి యువతకు స్పూర్తిదాయకమని అల్లూరి బాటలో యువత ముందుకు సాగాలన్నారు. నేడు బహుళజాతి సంస్థలకు ప్రజల శ్రమను ప్రైవేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అల్లూరి స్పూర్తితో మన రాజ్యాంగాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవడానికి మరో స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, రామచంద్ర మురళి, నర్సింగ్, భద్ర, నరేష్, పెంట్యా, లాల్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



గార్ల,మే7,ప్రభాతవార్త: ఇటీవల అకాల వర్షం గాలిదుమారం కారణంగా గడ్డివాముపై నుండి పడి మృతిచెందిన రైతు సంపత్ కుటుంబానికి 40లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని సీపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇటీవల అకాల వర్షం పిడుగులతో కూడిన గాలి వానకు గార్ల మండలకేంద్రంలోని పుట్టకోట బజార్‌కు చెందిన పేద రైతు గడ్డివాముపై నుండి పడి చికిత్స పొందుతూ మృతిచెందారని తెలుసుకున్న సీపిఐ గార్ల మండల సమితి ఆయన మరణం పట్ల దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంపత్ మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి తీవ్రంగా నష్టపోయిందన్నారు. వారి పిల్లలు అనాదలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆయన బార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ బానోతు భీక్యా నాయక్‌కు ఘన నివాళి

కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్

మరిపెడ, మే 7:(ప్రభాత వార్త) మరిపెడ మండలం రేఖ్యా తండా గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ కీ.శే. బానోతు భీక్యా నాయక్ గారు ఇటీవల అనారోగ్య కారణాలతో స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి చేరుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్ గారు భీక్యా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుమారులు బానోతు మల్సూర్ నాయక్, భానోత్ మనోహర్ గార్లతో పాటు కుమార్తెలు గుగులోత్ సరోజ గారు, బాధవత్ డోర్జన్ గార్లను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, శ్రీనివాసరావు, గుగులోత్ భాస్కర్, గాదెగాని నాగయ్య తదితరులు పాల్గొని భీక్యా నాయక్ సేవలను స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే



బయ్యారం,ప్రభాతవార్త,మే 7 ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తెలిపారు. అనునిత్యం ప్రజల సమస్యల పట్ల పోరాడుతున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బండి సంజయ్ అనుచరులు వీధి రౌడీల్లాగా విధ్వంసాన్ని సృష్టిస్తూ భయానక వాతావరణ కల్పిస్తూ కరీంనగర్ ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి చేయడం అనేది సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్నవారే హింసను ప్రోత్సహించడం,పోలీసుల సమక్షంలోనే దాడులు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏ విధంగా పనిచేస్తుందనేది తెలుస్తుందని హోం మంత్రి లేకనే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని మండిపడ్డారు. మా నాయకులపై ఎన్ని కుట్రలు చేసినా,ఎన్ని దాడులు చేసినా బిఆర్ఎస్ పార్టీ వెనుకడుగు వేయదని, ప్రభుత్వ వైఫల్యాల పట్ల,ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇటువంటి విధ్వంసకర అరాచక రాజకీయ వ్యవస్థకు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

## తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా ఆచార్య వెంకటనారాయణ



ఎడ్యుకేషన్ కేయూ, మే 7 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకటనారాయణ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమించారు. ఆచార్య కూరపాటి వెంకటనారాయణ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ రైతు సంఘాల కన్వీనర్‌గా కాకతీయ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగాధిపతిగా పార్టీ ప్రణాళిక అధ్యక్షులుగా సోషల్ సైన్స్ డీన్‌గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆచార్య వెంకటనారాయణకు పలువురు ఉద్యమకారులు కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్యుమరేటర్లకు కిట్లు, ఐడికార్డ్సు పంపిణీ

-తహశీల్దారు నాగరాజు



బయ్యారం,మే7,ప్రభాతవ్తా: జనగణన పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని బయ్యారం మండల తహశీల్దారు నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జనగణన ఫేజ్-1 పూర్తి చేసుకున్న ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్‌లకు ఆర్డర్ కాపీలు, ఐడికార్డులు, జనగణన కిట్స్ తహశీల్దారు నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ మండల ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఈ నెల 10లోగా చేసుకోవాలన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9వరకు ఉపాధ్యాయులు వారికి కేటాయించిన బ్లాక్‌లలో ఇంటింటికి తిరిగి హౌస్‌లిస్టింగ్, హౌస్ సెన్సస్ చేయాలన్నారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బీడుభూముల్లో సౌరవిద్యుత్ పలకలు ఏర్పాటు చేసుకోవాలి



బయ్యారం,మే7,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తపేట పంచాయతీ పరిధిలో రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమాలను మండల వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజు, విద్యుత్ శాఖ సహాయ సంచాలకులు రమేష్ మాట్లాడుతూ సౌరవిద్యుత్ లాభాలు, ప్రధానమంత్రి కుసుం పథకం ద్వారా రైతులు బంజర భూముల్లో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావీ వీరభద్రరావు, ఏఈవోలు నాగరాజు, ఫయాజ్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ పాలకవర్గం

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

గూడూరు పిఏసిఎస్ పాలకవర్గం తిరిగి గురువారం భాధ్యతలు చేపట్టింది. ఈ పాలకవర్గ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో పాలకవర్గాలను రద్దు చేస్తూ ఆరు మాసాల క్రితం ప్రభుత్వం పిఏసిఎస్‌లకు ప్రత్యేకాధికారులను నియమించిన విశయం తెలిసిందే. కాగా దీనిపై పలువురు హైకోర్టును



ఆశ్రయించగా ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ తిరిగి పాత పాలకవర్గాలనే కొనసాగించాలని ఆదేశిస్తూ తీర్పునిచ్చిన నేపథ్యంలో దీనికి అనుగుణంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పాత పాలకవర్గాలే తిరిగి నిర్వహణ పగ్గాలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు గురువారం పిఏసిఎస్ కార్యాలయానికి చేరుకొని భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ సిబ్బంది పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. తిరిగి భాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులను మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు పలువురు పిఏసిఎస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ పిఏసిఎస్ పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంక్షేమం కొరకు తిరిగి తమ సమయాన్ని వెచ్చిస్తామని, ప్రధానంగా ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతున్న మక్క రైతులను ఆ ఇబ్బందుల నుండి గట్టెక్కించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. భాధ్యతలు చేపట్టిన వారిలో డైరెక్టర్లు యాకాంబ్రం, యాకుబ్‌పాషా, యాకయ్య, మల్లేష్, రమేష్, జయపాల్, కృష్ణ ఉన్నారు.

## సౌర విద్యుత్‌పై రైతులకు అవగాహన

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గూడూరు రైతువేదికలో గురువారం రైతు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన



సమావేశంలో పిఎం కుసుమ్ పథకం, సౌర విద్యుత్ పంపులు, పునరుత్పాదక ఇంధన వినియోగంపై రైతులకు అవగాహన కలిగించారు. వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో డ్రోన్‌లను ఉపయోగించి పురుగుల మందు పిచికారి గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించారు. రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఓ అబ్దుల్‌మాలిక్, గూడూరు, అయోధ్యాపురం విద్యుత్ ఎఇలు కుమారస్వామి, శ్రీనివాస్, సబ్‌ఇంజనీర్ లక్ష్మణ్, సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలి రావాలి

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

తెలంగాణ శంఖారావం పేరుతో ఈనెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలం నుండి ప్రజలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండలానికి చెందిన బిజెపి నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం గూడూరులో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడారు. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం ప్రధానమంత్రి మోదీ తొలిసారిగా హైదరాబాద్ సభలో పాల్గొననున్నారని, ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాని, ఇందుకు అవసరమైన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాసమల్ల వెంకటేశ్వర్లు, మెరెడ్డి సురేందర్, ఆర్ కొమురయ్య, చెల్పూరు వెంకన్న, వీరన్న, సురేష్, సాయికుమార్, సుధాకర్, నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుని కుటుంబానికి అండగాలించిన తోటి వైద్యులు

**కొత్తగూడ మే 07 ప్రభాత వార్త :**

గ్రామంలో ఎవరైనా అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నారని తెలిస్తే చాలు. నా వంతు ప్రథమ చికిత్స చేస్తానంటూ ముందుకొచే వ్యక్తి ఎవరు అంటే బొజ్జ




జంపయ్య అని గ్రామ ప్రజలు తెలిపారు. గుండెపోటు తో ఇటీవల మృతి చెందడంతో గురువారం మండలంలోని ఆర్ఎంపి వైద్యులు బుజ్జ చంపే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతం వారి కుటుంబానికి మేము సైతం తోడుంటామని రూ. 23,500 నగదు ను స్థానిక సర్పంచ్ అక్షయ్ వర్మ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంపయ్య కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై రమేష్, రవీందర్, కొత్తూరు కృష్ణ, వెంకట నారాయణ చారి, రాజం సాంబయ్య, అల్లాడి రాజు, వెంకటనారాయణ చారి, చెన్నూరి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐయుకేఎస్ మహాసభను జయప్రదం చేయాలి

**కొత్తగూడ, మే 7, ప్రభాత వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఈనెల 11, 12 ,13 తేదీలలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఈక బిక్షం రైతులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పాలడుగు కృష్ణ స్మారక భవనం వద్ద మహాసభ గోడ పోస్టర్లను ఆవిష్కరించార్ను!!. ఈ సందర్భంగా ఈక బిక్షం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన విధానాల వల్ల రోజు దేశంలో 48 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలకు వ్యతిరేకంగా ఇల్లందులో జరిగే జాతీయ మహాసభకు రైతులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంగాల పాపన్న, చిర్రబోయిన పాపన్న, సీనియర్ నాయకులు తోలెం నరసన్న, టియుసిఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.









## 11 నుండి వేసవి శిక్షణా తరగతులు

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కొరకు ఈనెల 11 నుండి వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎమ్యీఓ సుజాత తెలిపారు. మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ వేసవి శిక్షణా తరగతులు ఈనెల 25 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో ఇండోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, గణితశాస్త్ర నైపుణ్యాలు, డ్రాయింగ్, క్రాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్, డ్యాన్స్, వాలీబాల్, షటిల్ గేమ్స్‌తో పాటు ఇతర ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. వివిధ పాఠశాలల్లో 5 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు స్ప్రే పంపుల పంపిణి

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఎంపిక చేసిన రైతులకు ఈనెల 8న స్ప్రే పంపులను ఉచితంగా పంపిణి చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు గూడూరు యూనియన్‌బ్యాంక్ మేనేజర్ రవి తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ చేతుల మీదుగా స్ప్రే పంపులను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మేనేజర్ విజ్ఞప్తి చేసారు.

## మట్టెవాడకు మరో ఎఎన్ఎంను నియమించాలి

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ ఆరోగ్య ఉపకేంద్రానికి మరో ఎఎన్ఎంను నియమించాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. ఈ ఉపకేంద్రం పరిధిలో రెండు గ్రామపంచాయతీలకు చెందిన ఐదు ఆవాస గ్రామాలున్నాయని, సుమారు ఐదు వేల జనాభా ఉందని, మారుమూల ప్రాంతంలో ఉన్న ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీ కుటుంబాల సౌకర్యం దృష్ట్యా సబ్ సెంటర్‌కు మరో ఎఎన్ఎంను కేటాయించాలని కోరారు. ఈ ఉపకేంద్రంలో గతంలో ఒక వైద్యుడితో పాటు రెండవ, మూడవ ఎఎన్ఎంలు పని చేసేవారని, ఉన్నత చదువుల నిమిత్తం డాక్టర్ వెళ్లిపోగా మూడో ఎఎన్ఎంను సీతానగారం బదిలీ చేసారని అన్నారు. మారుమూల ప్రాంతాలకు ఆరోగ్య సేవలను చేరవేసే విధంగా గతంలో బదిలీ చేసిన మూడవ ఎఎన్ఎంను తిరిగి మట్టెవాడ ఉపకేంద్రానికి పంపించాలని కిరణ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు.

## కొండగట్టుకు బయలుదేరిన స్వాములు

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల శ్రీ మల్లి కార్జునస్వామి దేవాలయ ఆవ రణంలో ఉన్న క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామిని 11 మం ది హనుమాన్ దీక్ష స్వాములు దర్శించుకుని కొండగట్టుకు పా దయాత్రగా గురువారం బలు దేరారు.150 కిలో మీటర్లు పాదయాత్ర చేసి వేములవాడ మీదుగా కొండగట్టుకు చేరుకొ ని స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేయనున్నట్లు తీగల రాజు స్వామి తెలిపారు.పాదయాత్రలో పులి సాగర్, దొంతూరి సాయిచంద్,దొంతూ రి సాయి కిరణ్, దొంతూరి రంజిత్, బబ్లు, వికాస్, సిద్దు, సన్నీ, వీరస్వామి, సోల్తి చర ణ్, స్వాములు ఉన్నారు.



# రామచంద్రపురం కేంద్రంగా ఏజెన్సీ గ్రామాల్లో

# పే నియర్‌బై యాప్‌తో ఘరానా మోసం..




-మినీ బ్యాంక్ సెంటర్ల నుండే నయా దందా..!

-పదేండ్లుగా నిరక్షరాస్యుల నుండి నగదు దోపిడి

-పట్టించుకోని బ్యాంకు అధికారులు

బయ్యారం,మే7,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలం ఏజెన్సీ గ్రామాల్లో పే నియర్‌బై యాప్‌లతో వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో సొమ్మును మినీ బ్యాంకుల పేరుతో కోట్ల రూపాయలను గుట్టుచప్పుడు కాకుండా కొల్లగొడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో పే నియర్‌బై యాప్‌తో బ్యాంకు వినియోగదారుల ఆధార్ కార్డులతో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలోని సొమ్మును వారి అవసరాల నిమిత్తం డబ్బులు డ్రా చేసేందుకు మినీ బ్యాంకులకు వస్తున్న గిరిజనుల ఖాతాదారులకు అసలైన బ్యాంకు బ్యాలెన్స్ వివరాలు తెలయపరుచకుండా ఒక్కొక్కరి ఖాతాల్లో సొమ్మును వేల రూపాయలు ఖాజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో వివిధ బ్యాంకుల ఖాతాదారులు తమ సొమ్మును పొదుపు చేసుకొని అవసరం ఉన్నప్పుడు నేరుగా బ్యాంకు వెళ్లి తమ ఖ్బులను డ్రా చేసుకునేవారు. కాలానుగుణంగా బ్యాంకు సేవలు గ్రామాలకు విస్తరించే విధంగా మినీ బ్యాంకులు ఏర్పాటు కావడంతో నిర్వహకులు బయోమెట్రిక్ ద్వారా లావాదేవీలు జరుపుతున్నారు. దీంతో గ్రామాల ప్రజలు తమ అవసరాలకు నిమిత్తం మినీ బ్యాంకులకు వెళ్లి నగదును డ్రా చేసుకొని అవసరానికి ఉపయోగించుకునేవారు. ఇదే అదునుగా భావించిన మినీ సెంటర్ల నిర్వహకులు గిరిజన నిరక్షరాసులు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు, రైతులు నుండి రామచంద్రపురం గ్రామంలో పేనియర్ యాప్ ద్వారా నిర్వహకుడు లక్షల రూపాయల మోసాలకు పాల్పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రామచంద్రపురం, రెడ్యాతండా, కస్తూరి నగరం, మొట్లతిమ్మాపురం, చింతోని గుంపు, కంబాలపల్లి, భీమ్లాతండా, అల్లిగూడెం, చర్లపల్లి, భద్రుతండా, పెంకుతండా, సింగారంతండా, జగత్రావుపేట తదితర గ్రామాల్లోని మినీ బ్యాంకు సెంటర్ నుండి భూక్య పూలి, దరావత్ మల్సూర్, జర్పుల భీమా, హరిలాల్, కాంతి, సూర్య, వీరన్న తదితరుల ఖాతాల్లో సొమ్మును పలు దఫాలుగా ఆర్థిక లావాదేవీలు జరుగడంతో బ్యాంకు ఖాతాల వారిని పెద్ద ఎత్తున మోసగించినట్లు తెలిసింది. మినీ బ్యాంకు నిర్వహకులు వెయ్యి రూపాయలకు రూ.20 కమిషన్ తీసుకుంటూ ఖాతాలోని అసలు నగదు కంటే తక్కువ ఉందని చెప్పి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు వేయించుకొని ఎక్కువ డబ్బులను దొంగచాటుకు డ్రా చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. టిజిబీవి బ్యాంకు ఖాతాదారు గుగులోతు రాజలి ఈ నెల 5న రామచంద్రపురం మినీబ్యాంకు సెంటర్‌లో తన ఖాతాలో సొమ్మును పరిశీలించగా మినీ బ్యాంకు నిర్వహకుడు ఖాతాల్లో 11వేలు ఉండగా రూ.7వేలు ఉన్నాయని నమ్మబలికి ఉన్నదాని కంటే తక్కువ చెప్పి 6వేలు ఇచ్చి 4వేలు మినీ బ్యాంకు నిర్వహకుడు ఖాజేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు తాను వరద రోజులు పనిచేశానని దీనిపై అనుమానం వచ్చి బ్యాంకుకు వెళ్లగా ఈ నెల 5న పదివేలు డ్రా చేసినట్లు ఉందని చెప్పి స్టేట్‌మెంట్ కాగితం ఇవ్వడంతో అసలు విషయం బయటకు వచ్చింది. జరిగిన విషయం బాధితురాలు తన అల్లునికి చెప్పడంతో అతను రామచంద్రపురం మినీబ్యాంకు సెంటర్ నిర్వహకునికి ఫోన్ చేసి అడుగగా పొరపాటున ఇచ్చానని చెప్పి 4వేలు బాధితురాలి ఇంటికి వెళ్లి ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తుందని బాధితురాలు తెలిపింది. ఈ వార్త మండలంలో దవానంలా వ్యాపించడంతో చుట్టూప్రక్కల గ్రామాలు, తండావాసులు బ్యాంకు పుస్తకాలతో లావాదేవీల వివరాలపై బ్యాంకుల్లో క్యూకట్టారు. మండలంలో సుమారుగా 40నుండి60సెంటర్ల వరకు ఉన్నాయని వీటి ద్వారా ఖాతాదారులు సేవలు పొందుతున్నట్లు సమాచారం. మినీబ్యాంకులో నిరక్ష్యరాస్యులైన ఖాతాదారులను ఆసరా చేసుకొని వారి నుండి పెద్దమొత్తంలో నగదును దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత పదేండ్లుగా అక్రమార్కులకు మినీ బ్యాంకు సెంటర్లు అడ్డాలుగా కొనసాగుతున్నట్లు మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీబ్యాంకు ద్వారా సేవలను మరింత సురక్షితం చేసి ఖాతాదారులకు బ్యాంకుల పట్ల నమ్మకం కలిగించే విధంగా చర్యలు ఉండాలని పలువురు వేడుకుంటున్నారు.



## మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

బయ్యారం,ప్రభాతవార్త,మే 7.



జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను,సమస్యలను పరిష్కరించాలని జిల్లా సొసైటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిషను కలిసి వినతి పత్రం అందించారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ స్నేహ శబరిష సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు.బయ్యారంలో ఖాళీగా ఉన్న ఏఎంసీ గోదాములను మార్క్ ఫెడ్ వారికి కేటాయించి,దాని నిర్వహణ ఎస్ డబ్ల్యూసి వారు చూసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు.ఏఎంసీ గోదాం విషయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఏఎంసీ చైర్మన్ కృషి కి బయ్యారం మండల రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇతర సొసైటీ చైర్మనులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

-ఎస్సై కుశకుమార్

చిన్నగూడూరు,మే7,ప్రభాతవార్త:



మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్ హెచ్చరించారు. ఎస్సై కుశకుమార్ గురువారం రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఇసుక ర్యాంపుల వద్ద జేసీబీల సహాయంతో ఇసుక ర్యాంపుల వద్ద కందకాలు తవ్వించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశారు.

## గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

మహబూబాబాద్ టౌన్,మే7,ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విభాగానికి సంబంధించిన పనుల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వాములను చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరును నిబంధన ప్రకారం కమిటీల ద్వారా మంజూరు చేసి అందించాలని ఇప్పటికే మంజూరు చేసిన వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉండాలని అందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జెడ్పిసిఈవో పురుషోత్తం, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

చిన్నగూడూరు,మే7,ప్రభాతవార్త:



చిన్నగూడూరు ఎస్సై గా కుశకుమార్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా గురువారం బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుండి మురళి, ఉపాధ్యక్షులు గంధసిరి వెంకన్న, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగికి న్యాయం చేయాలి

మహబూబాబాద్ రూరల్,మే7,ప్రభాతవార్త:



జిల్లాలోని దోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ జమాల్ గత 18 సంవత్సరాలుగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగిగా విధులు నిర్వహించాడని ఇటీవల ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడని అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఎన్‌హెచ్ఎం జెఏసి ఆధ్వర్యంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, డియంహెచ్‌వో రవిరాథోడ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెఏసి జిల్లా అధ్యక్షుడు దుంగ్రోత్ కుమార్ మాట్లాడుతూ వారి కుమారినికి కారుణ్యనియామకం కింద ఉద్యోగం కల్పించాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుల నాగరాజు, జ్యోతి, సువర్ణ, నీలమ్మ, హరిత, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న టీజీఎడ్‌సెట్ -2026 ప్రవేశపరీక్ష

ఎడ్యుకేషన్ డెస్క్, మే 7 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన టీజీ ఎడ్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షను ఆన్‌లైన్ విధానంలో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు టీజీ ఎడ్‌సెట్ -2026 కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశపరీక్ష తెలంగాణ రాష్ట్రంలోని 16ప్రాంతీయ కేంద్రాలలోని 59పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో జరుగుతుందని పేర్కొన్నారు. మొదటిసెషన్ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు మొత్తం 35,482మంది అభ్యర్థులు తమపేర్లను నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఈనెల 8,9 తేదీలలో రూ.5వేల అపరాధ రుసుముతో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు. అలాగే, ఎడ్‌సెట్ - 2026హాల్ టికెట్లను ఈనెల 9వ తేదీ ఉదయం 10గంటల నుండి అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు.

# తెలంగాణలో భవిష్యత్తు బి ఆర్ ఎస్ దే

### కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజానీకం.. మాజీ మంత్రి హరీష్ రావు

**కోదాడ, మే 7, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని మాజీ మంత్రి, టిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పేర్కొన్నారు. గురువారం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన స్థానిక గుడి గుంట అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దే అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. పైగా కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ఆపేశాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాత్ కరోడో మే కామ్ పకోడో మే అన్నట్లుగా ఉందన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం శూన్యం. ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు రావడం లేదు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదు. కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింది. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు. గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా అని ప్రశ్నించారు.





బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ఎస్సారెస్పీ ఫేజ్ 2 పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించామన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నాడు. కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. అసలైన నాయకుడు ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పసలేని ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని జనం ఎదురుచూస్తున్నారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. హమాలీలు దొరక్క వడ్ల కొనుగోళ్లు ఆగుతున్నాయంటే ఏకంగా బీహార్ నుంచి ప్రత్యేక రైళ్లలో కూలీలను తీసుకొచ్చి వడ్ల లోడ్లు దించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆనాడు కరోనా సమయంలో 93 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొన్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని గొప్పలు చెప్పి.. ఇప్పటి వరకు కేవలం 17 లక్షల టన్నుల వడ్లను మాత్రమే కాంగ్రెస్ కొన్నది. కరోనా మనుషుల ప్రాణాలు తీస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే. ఎరువు బస్తాల కష్టాలు, కరెంటు కష్టాలు, నీళ్ల కష్టాలు.. ఆఖరికి పండిన వడ్లు అమ్ముకోవాలన్నా కష్టాలు తప్పడం లేదని విమర్శించారు. యూరియా అమ్ముకోవడం చేతకాని ప్రభుత్వం, మొన్నటి దాకా ఆన్లైన్ యాప్ లు పెట్టింది, ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాల పైనే బ్యాన్ పెట్టి రైతులను గోస పెడుతోందన్నారు. అస్తమానం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ఏసీ రూములు వదిలి వడ్ల కల్లాల దగ్గరికి వచ్చి రైతుల కష్టాలు విన్నారా అని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐకేపీ కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి. అమాయకుడైన బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్ ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పొట్టనబెట్టుకుంది. రేపు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఆ లెక్కలన్నీ ముంగటేస్తాం, ప్రతి ఒక్కరి తాట తీస్తామన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌తో వ్యవసాయానికి అత్యంత లాభదాయకం



**బచ్చన్నపేట, మే 7 ప్రభాతవార్త :**

సౌర విద్యుత్తుతో వ్యవసాయంలో అత్యంత లాభదాయకమైన మార్గం అని ఎడిఎ వేణుగోపాల అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని రైతువేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వేడుకల్లో భాగంగా విద్యుత్ శాఖ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌరవిద్యుత్తుతో సాగు (సోలార్ ఫార్మింగ్) ఆధునిక వ్యవసాయంలో అత్యంత లాభదాయకమైన మార్గం అని, ఇది రైతులకు పెట్టుబడి ఖర్చులను తగ్గించడమే కాకుండా, అదనపు ఆదాయ వనరుగా కూడా మారుతోందన్నారు. వ్యవసాయరంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ముఖ్యంగా సౌరవిద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. సోలార్ పంపుసెట్ల ఏర్పాటుద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతోపాటు సాగు మరింత లాభదాయకంగా మారుతుందని అధికారులు వివరించారు. పగటి వేళల్లోనే నీటిపారుదల సౌకర్యం అందుబాటులో ఉండటంవల్ల రైతులకు సమయం, వ్యయం రెండూ ఆదాఅవుతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌరవిద్యుత్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మండలఅధికారి విద్యాకర్‌రెడ్డి, ఏఈలు గదారి రాజుకుమార్, సతీష్, విద్యుత్‌శాఖలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూర్తిగా పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**దేవరుప్పుల, మే 7 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని చిన్నమదూరు గ్రామంలోని చెరువులో ఉపాధిహామీ కూలీలు చెరువు పూడికతీత పనులను చేపట్టగా గురువారం ఎంపీడీవో మేనక పౌడెల్ ఈజీఎస్ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమృత్ సరోవర్‌లో భాగంగా చెరువులను ఆధునీకీకరణ చేస్తున్నట్టు తెలిపారు. భూగర్భ జలాభివృద్ధికి ఉపాధి పథకంద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీడీఓ మేనక పౌడెల్ పేర్కొన్నారు. చెరువులు, కుంటలను పునరుద్దరణ చేయడం ద్వారా భూగర్భజలాలు సమృద్ధిగా పెంపొందుతాయని ఆమె అన్నారు. తాగు, సాగునీటికి ఉపయోగపడతాయని సర్పంచ్ మైదం జోగేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఏపీవో, ఈసీయు, మోహన్, టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.ధర్మాజీ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫోన్ నెంబర్ అప్‌డేట్ చేసుకోవాలి

**తరిగొప్పుల, మే 7 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలంలోని రైతులు అందరూ వినియోగిస్తున్న తమ ఫోన్‌నెంబర్‌ను క్లస్టర్ల పరిధిలోని ఏఈఓల వద్ద నవీకరణ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విక్రమ్ మనోహిత్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ నెంబరు అప్డేట్ చేయని రైతులకు వానాకాలం సాగుకు యూరియా కొనుగోలు చేసే అవకాశం ఉండదని అన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి ఆయా క్లస్టర్ల ఏఈఓ లను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజల్లో భక్తి భావం అభినందనీయం : మాజీ మంత్రి తన్నీరు

**మునగాల , మే 7 , ప్రభాతవార్త :**

ప్రజల్లో భక్తి భావం అభినందనీయమని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ధ్వజ స్తంభ, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి హాజర య్యారు. ఆధ్యాత్మికతతో ప్రజల్లో మానసికచింతన దూరం చేయవచ్చు అని అన్నారు. ప్రతి మనిషిలో చింతన దూరం చేసి నట్లు యితే మానసిక ప్రశాంతత లభిస్తుం దన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి శ్రమించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ముందుగా పురోహితుల వేద మంత్రాల మధ్య ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మునగాల లోని తెలంగాణ తల్లి





విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రానికి చేరుకున్న మాజీ మంత్రికి బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అలాగే మండల పరిధిలోని గణపవరంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నాగార్జునసాగర్, నకిరేకల్, కోదాడ మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్య యా దవ్, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనా రాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, అధికార ప్రతినిధి ఎల్ పి. రామయ్య, తిమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ కె.రాములమ్మ, దేవాలయ కమిటీ నిర్వాహకులు మల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించాలి

**నడిగూడెం, మే 7, ప్రభాతవార్త:**

ఈనెల 13 నుంచి నిర్వహించే ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సులోచన రాణి కోరారు .గురువారం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవా లని విద్యార్థులను కోరారు .వచ్చే విద్యా సంవత్స రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ర్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయా లన్నారు. ప్రతి అధ్యాపకుడు తమకు కేటాయిం చిన పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ప్రభుత్వ కళాశాలలోనే చేరే విధంగా ముందస్తు ప్రచారం నిర్వహించాల న్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థుల నమోదు కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలిసారి కళాశాలకు విచ్చేసిన డిఐ ఈవో ను ప్రిన్సిపల్ డి. విజయ నాయక్ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. సబ్జెక్టు వారీగా కళాశాల వారీగా ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి భవిష్యత్తులో ఉత్తీర్ణత సాధించేందుకు సూచనలు చేశారు .

